



మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 34 | కర్నూలు | బుధవారం మార్చి 11 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

### క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు
### వివిధ సంస్థలకు భూ కేటాయింపులు
### సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశంలో చంద్రబాబు





అమరావతి,మార్చి10(శ్రీచక్ర) : తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు సీబీఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతిచ్చింది. సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల హెచ్‌ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సమీక్ష జరిగింది. అలాగే రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కూడా వివరంగా చర్చించారు. వివిధ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏపీడీసీఎల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# 13న పీఎం కిసాన్ నిధులు విడుల

### అసోం వేదికగా ప్రధాని పంపిణీ

న్యూఢిల్లీ,మార్చి10(శ్రీచక్ర) : దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. ప్రధాని మోదీ.. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో వేస్తారు. ఈ దఫా కోసం మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను కేటాయించారు. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత పీఎం-కిసాన్ నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశంలో పదకొండు కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరనుంది. ఇప్పటి వరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా అన్నదాతలకు ఈ నిధులు అందించబడ్డాయి. కాగా, ఏపీ ప్రభుత్వం ఇదే సమయంలో పీఎం-కిసాన్‌తో కలిపి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.

# యువ క్రికెటర్లకు ప్రేరణ

### పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు
### ఉమ్మడి జిల్లా, నగరం, మండల, పంచాయితీల్లోనే నిర్వహణ
### మార్పులను ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్



అమరావతి,మార్చి10 (శ్రీచక్ర) : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపుంరం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయంతీల్లో ఘనంగా నిర్వహి ంచాలని పవన్ కళ్యాణ్ పిలుపుని చ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహి ళలకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందంర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుక లను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహిం చాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా పరిగణ నలోకి తీసుకని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరిం చారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# ఎపిలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు


### విస్తారమైన సముద్రతీరం, సహజ వనరులు ఉన్నాయి
### పెట్టుబడులు పెట్టడానికి రండి
### ముంబైలో జరిగిన ఎక్స్‌పోలో మంత్రి కందుల దుర్గేశ్ పిలుపు




ముంబై,మార్చి10(శ్రీచక్ర) : ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, 2024-29 నూతన పర్యాటక పాలసీ ద్వారా ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్క్‌లు, వాటర్ ఫ్రంట్ అట్రాక్షన్స్, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.ముంబైలో 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్(ఐఏఏపీఐ) ఎక్స్ పోలో పర్యటకశాక మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపీలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్క్‌లు, వాటర్ పార్క్‌లు, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. ఏపీలో వినోద రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనువైన వాతావరణం ఉందన్నారు. విమానాశ్రయాల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాలు, పెరుగుతున్న పట్టణీకరణ వంటివి రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా మార్చాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దార్శనికతతో 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ను రూపొందించామని మంత్రి దుర్గేశ్ చెప్పారు. హోటళ్లు, థీమ్ పార్క్‌లు, రిసార్టుల కోసం భూమి కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ.. దేశంలోనే మొదటిసారిగా ఈ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన ప్రకటించారు.

# ఎపిలో పెరుగుతున్న ఎండల తీవ్రత

### ముందస్తు చర్యలపై ప్రభుత్వం అప్రమత్తం
### అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత




అమరావతి,మార్చి10(శ్రీచక్ర) : రాష్ట్రంలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముందస్తు చర్యలపై సమీక్షించింది. ఎండల తీవ్రత, వడగాల్పుల పరిస్థితులపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఎస్‌డీఎంఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్‌ను హోంమంత్రి ఆవిష్కరించారు. అధికారులందరూ ఈ అనుసరించి ముందుకు సాగాలని ఆదేశించారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని మంత్రి అనిత హెచ్చరించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని.. వడదెబ్బ కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పశువుల రక్షణకు సంబంధించి సూచనలు జారీ చేయాలని సూచించారు.

# ఇరిగేషన్ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

### ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి
### ప్రణాళికా బద్ధంగా పనులు సాగుతున్నాయి
### పోలవరం పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల





పోలవరం,మార్చి10(శ్రీచక్ర) : పోలవరం సహా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను క్రమపద్ధతిలో పూర్తి చేసేలా ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం పోలవరం ప్రాజెక్టు పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇరిగేషన్ రంగానికి గతంలోనూ, ప్రస్తుతం కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి ప్రాజెక్టులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసం కావడంతో, నాణ్యత, ప్రజా భద్రత దఅష్ట్యా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) డిజైన్స్ ప్రకారం పోలవరం పనులు జరుగుతున్నాయని, అంతర్జాతీయ నిపుణుల ప్యానల్ సూచనలు పాటిస్తూ నిర్మాణం కొనసాగుతోం దన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ప్రతిరోజూ డిజైన్ల ప్రకారం జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తోందని, పనుల పురోగతిని కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని చెప్పారు. కొత్త డయాఫ్రం వాల్ మొత్తం 1372 మీటర్లకు గానూ అదే విధంగా ఈసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో నేలను గట్టిపరచే వైబ్రో కాంప్యాక్షన్ పనులు పూర్తి చేశామని, ఈ ఏడాది జూన్ నాటికి కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

# ప్రత్యేకాధికారుల పాలనలోకి మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు

### ఎపి ప్రభుత్వం ఆదేశాలు జారీ

అమరావతి,మార్చి10( ఏపీ వ్యాప్తంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు, నగరపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. 6 నెలలు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యేవరకు ప్రత్యేక అధికారుల పాలన సాగించనున్నారు. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి రానుంది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, ఒంగోలు, విజయనగరం, మచిలీపట్నం, చిత్తూరు కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన సాగనుంది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు.



# సంపాదకీయం

## పదేళ్లలో 61 యుద్ధాలు...

### ముగింపు ఎప్పుడు

భారత ప్రధాని నరేంద్రమోదీ నాలుగేళ్ల క్రితం రష్యా?ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం కాగానే ఒక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల ప్రతినిధులతో మాట్లాడి ఇది యుద్ధాల యుగం కాదని తెలిపారు. మోదీ ఈ మాట అన్నప్పటికీ ఆయన అంచనా తప్పింది. 2016 నుంచి 2026 మార్చి వరకు చూసినట్లయితే ప్రపంచ వ్యాప్తంగా అనేక యుద్ధాలు జరిగాయి. అంతర్జాతీయంగా యుద్ధాలను అధ్యయనం చేసే సంస్థ 78 దేశాలు పదేళ్లలో యుద్ధాలు చేశాయి. ఈ 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయి. ఇందులో ప్రభుత్వాలు ఉన్నాయి. ఉగ్రవాద సంస్థలు ఉన్నాయి. స్వతంత్రం కోసం పోరాడే సంస్థల ఉన్నాయి. 2016?2026లో 61 యుద్ధాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వాలు, ఉగ్రవాద గుండాలు, విముక్తి సంస్థలు పాల్గొన్నాయి. యూరప్‌లో రష్యా?ఉక్రెయిన్ యుద్ధం మ్యాపులు మార్చింది. యూరప్‌లో ఉద్రిక్తత కొనసాగుతోంది. మాజీ రష్యా ప్రాంతం అజర్‌బైజాన్, ఉక్రెయిన్‌లో, గల్ఫ్‌లో 1948 నుంచి అనేక దేశాలు యుద్ధాల్లో ఉన్నాయి. ఆఫ్రికాలో, ఆసియాలో యుద్ధాలు జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల యుద్ధాలు, అంతర్గత తిరుగుబాట్లు జరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం 2022, ఫిబ్రవరిలో మొదలైంది. 1948లో ముగిసిన రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన అతిపెద్ద యుద్ధం ఇదే. మ్యాపును మార్చే యుద్ధంగా చెప్పవచ్చు. 1990?91లో సోవియన్ యూనియన్ పతనం అయిన తర్వాత యూరప్ జాగ్రఫీ మారింది. ఇప్పుడు రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఆర్థిక నష్టం, జన నష్టం, సంపద నష్టం విపరీతంగా జరిగింది. ఏళ్ల తరబడి యుద్ధం కొనసాగడమే ఇందుకు కారణం.ఇజ్రాయెల్ 2023 అక్టోబర్‌లో హమాస్‌కు చెందిన ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడిచేసి అనేక మందిని ఊచకోత కోశారు. దీంతో ఇజ్రాయెల్ గాజాపై దాడిచేసింది. ఇది రెండేళ్లు కొనసాగింది. ఆ తర్వాత లెబనాన్, హెజ్‌బొల్లాపై దాడి చేసింది. ఉగ్రవాద నాయకులను హతమార్చింది. ఇరాన్‌పైన కూడా 2025లో 12 రోజులు దాడి చేసింది. ఇదంతా గల్ఫ్‌లో ఉద్రిక్తలను తెలియజేస్తుంది. ఇక హూతీ రెబల్స్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియా, అనుకూలంగా యూఏఈ కొట్టుకుంటున్నాయి. 2016 నుండి 2026 మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.: రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ సంఘర్షణలు ప్రపంచ శాంతికి ముప్పుగా పరిణమించాయి.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాటో దేశాలకు విస్తరించి, అణ్వస్త్ర దాడులకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భారత్ చైనా (డోక్లాం, గల్వాన్) వంటి సరిహద్దు ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది. సాంప్రదాయ ఆయుధాలతో పాటు, సైబర్ దాడులు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు (ఖతీనీజూజీణజీనిటజీ) కూడా ఈ యుగంలో భాగమయ్యాయిఇక సిరియా అంతర్యుద్ధం మొదట్లో తర్వాత టర్కీ సహకారంతో యుద్ధం చేస్తోంది. అమెరికా టర్కీ అనుకూల సున్నీ ప్రభుత్వం ఏర్పడేలా చేసింది. ఇజ్రాయెల్ దక్షణ సిరియాపై దాడి చేసింది.ఇక భారత్‌లో 2017లో డోక్లాం, 2020లో గల్వాన్ సంఘటన జరిగాయి. ఇవి పెద్ద యుద్ధాలు కాకపోయినా ఏళ్లపాటు సైన్యం మోహరించాల్సి వచ్చింది. 2025లో ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగింది. పాకిస్తాన్ శరణు వేడుకోవడంతో భారత్ ఆపరేషన్ సిందూర్‌ను హోల్డ్‌లో పెట్టింది. 2025లో ఆఫ్గానిస్తాన్, పాకిస్తాన్‌కు యుద్ధం జరిగింది. ఈ ఏడాది కూడా యుద్ధం కొనసాగుతోంది.ఆఫ్రికాలోనూ సూడాన్, సౌత్ సూడాన్, సోమాలియా, ఇథియోపియా, కాంగోలోనూ యుద్ధాలు జరుగుతున్నాయి. నార్త్ కొరియా, సౌత్ కొరియా, కంబోడియా, థాయ్‌లాండ్ మధ్య యుద్ధాలు సాధారణం అయ్యాయి. అజర్‌బైజాన్, ఆర్మేనియా మధ్య యుద్ధం జరిగింది. యుద్ధ రంగంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడే సైనికులు తీవ్రమైన శారీరిక, మానసిక అనుభవాలను ఎదుర్కొంటారు. మరణించిన వారి జీవితం అంతటితో సమసిపోయినా వారి కుటుంబాలకు అది చిరకాల బాధాకారణమౌతుంది. గాయపడినవారు మానసికంగాను, శారీరికంగాను, ఒకోమారు జీవితాంతం, అనేక వైకల్యాలతో బ్రతుకు గడపవలసి వస్తుందిజన నష్టంతో పాటు ఆస్తి నష్టం, ఆర్థిక వ్యవస్థ గందరగోళం, మానసిక వత్తిడులు సామాన్య జనానీకంపై ప్రగాఢమైన ప్రభావం కలిగి ఉంటాయి. నేరము, శిక్ష, ద్వేషం, జాతి వైరం, తెగింపు వంటి భావాలు సమాజాన్ని చాలాకాలం అంటిపెట్టుకొని ఉంటాయి.సమాజం ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతినే అవకాశం ఉంది. కోలుకోవడానికి సంవత్సరాలు లేదా దశాబ్దాలు పట్టవచ్చును. దేశ వనరులు చాలావరకు ప్రగతి నుండి సైనిక అవసరాలకు కేటాయింపబడవచ్చును.దేశంలో నెలకొన్న సంక్షోభం వల్ల, జనంలో రేకెత్తిన తీవ్ర భావాల వల్ల ప్రజలను రెచ్చ కొట్టే నాయకులు అధికారాన్ని హస్తగతం చేసుకొనే అవకాశం ఎక్కువవుతుంది.అణ్వాయుధాలు, రసాయనిక ఆయుధాలు, మందు పాతరలు వంటి వాటి వినియోగాల వల్ల ఆరోగ్యం, జీవనం అస్తవ్యస్తం కావచ్చును.2022లో యుద్ధం జరిగినప్పుడు అజర్‌బైజాన్ ఆధిపత్యం కనబర్చింది. 2023లో జరిగిన యుద్ధంలో 1.5 లక్షల మంది ఆర్మేనియాకు వెళ్లారు.మొత్తంగా 2016 నుంచి 2026 వరకు 61 యుద్ధాలు జరిగాయి. దీంతో మోదీ చేసిన ప్రకటన తప్పు అనిపిస్తుంది. భారత్ యుద్ధానికి సర్వదా సన్నద్ధంగా ఉంది. అందుకే గల్వాన్‌లో చైనాను, డోక్లాంలో చైనాను నిలువరించింది. మోదీకి ఏమాట చెప్పినా ఒక్కటి వాస్తవం. ప్రపంచంలో శాంతి కావాలంటే శక్తి ఉండాలి శస్త్రం కావాలి.

# శ్రీరాముడు భారతీయుల గుండె చప్పుడు

**నందికొట్కూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

**తితిదే డాక్టర్ మల్లు వేంకట రెడ్డి**




నందికొట్కూరు, మార్చి 10 (శ్రీచక్ర): ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరాముడు భారతీయుల గుండె చప్పుడని, రాముని పాత్ర మానవ సమాజ మనుగడకు దిక్సూచి అని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం మొదటి రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సి. హెచ్.వి. రాజారెడ్డి శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. మల్యాల భజన మండలి వెంకట రమణ ఆధ్వర్యంలో చేసిన భజన కార్యక్రమం జనరంజకంగా సాగినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారమండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బి.వెంకోజి రావు, కోశాధికారి ఏం సత్యనారాయణ రావు, అర్చకులు శ్రీధర్, జి వెంకట రమణయ్య, జి సరోజ, యం. జయగౌరి, జి కృష్ణారావు, భవాని కుమార్, పి.సాయి దీప, జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రేపు కోలంక సొసైటీ మహాజన సభ

కాజులూరు, మార్చి 10( శ్రీచక్ర)గురువారం కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ నిర్వహించనున్నట్టు ఆ సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహానాయుడు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ తమ సంఘం పరిధిలో గల కోలంక, పెద్దలంక, నామవానిపాలెం, రైతులు అంతా ఉదయం 11గంటలకు కోలంక సొసైటీ వద్ద నిర్వహించే ఈ సభలో పాల్గొని సభ జయప్రదం చేయాలని కోరారు.



# నైపుణ్యమును సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి

**వక్ఫ్ ఆస్తులను సద్వినియోగం చేసుకోవాలి**

**న్యాయశాఖ మరియు మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్**

**పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్**







కర్నూలు, మార్చి 10 (శ్రీచక్ర): నైపుణ్యమును సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి,వక్ఫ్ ఆస్తులను సద్వినియోగం చేసుకోవాలి అని మైనారిటీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్ ల పంపిణీ కార్యక్రమంలో పేర్కొన్న మంత్రి ఎన్ ఎం డి ఫరూక్. మంగళవారం ఉదయం ఉస్మానియా కాలేజీ దగ్గర టీ జి వెంకటేష్ షాది ఖానా హాల్లో జరిగిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా న్యాయశాఖ మరియు మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ... వక్ఫ్ బోర్డ్ దగ్గర ఖరీదైన భూములు ఉన్నాయని పట్టింపులకు తగాదాలకు పోకుండా వాటిని సద్వినియోగం చేసుకొని ముస్లిం మైనారిటీలు లబ్ధి పొందాలని కోరారు. గతంలో కర్నూలు జిల్లాకు నేను మంత్రి గా ఉన్నప్పుడు కేఈ కృష్ణమూర్తి కూడా మంత్రిగా ఉన్నారు అయ్యపు రెడ్డి పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు. ఆ సమయంలో ఈద్ గా కు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాము , హాజీరా ఉమెన్స్ కాలేజ్ ను ఏర్పాటు చేశాం , ఆంధ్ర ప్రదేశ్ లో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం , హైదరాబాద్ లో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం , మఖాన్ - దుకాణ్ స్కీమ్ తీసుకుని వచ్చాం, కర్నూలుకు ఉర్దూ అకాడమీ ని తీసుకుని వచ్చాం , ముత్తవల్లిలకు , మౌజర్లకు గౌరవ వేతనం ఇస్తున్నామని , గతంలో కార్పొరేషన్ ద్వారా లక్షల్లో లోన్లు ఇప్పించాం గత ఐదు సంవత్సరాలు మాత్రం ఏమీ జరగలేదు అని తెలిపారు. ఇప్పుడు మళ్లీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్కిల్ కాంప్లెక్స్ కట్టాం కంప్యూటర్లు ఏర్పాటు చేశాం డెవలప్మెంట్ కు ప్రోత్సహిస్తున్నాము అని మీకున్న నైపుణ్యాన్ని ఇంకా మెరుగుపరుచుకొని అభివృద్ధిలోకి రావాలని తెలిపారు . ఇపుడు మీకు కార్పోరేషన్ అందిస్తున్న 141 ( ఒకటి రూ6,400/- లు) కుట్టు మిషన్లతో మీ కుటుంబాలను వృద్ధి లోకి తీసుకొని రావాలని , కొత్తగా ఆలోచించి నైపుణ్యం పెంచుకొని మంచి పనులు చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని మహిళలను కోరారు. మీ నైపుణ్యాలను ఇంకా పెంచుకోవాలని మీ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని వారిని కోరారు. ఈ సందర్భంగా పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్ మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో వక్ఫ్ కమిటీ ఏర్పాటు చేయకుండా ఉండిపోయారని దానివల్ల ముస్లిం మైనారిటీలకు నష్టం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 141 ( ఒకటి రూ6,400/- లు ) ఉషా కంపెనీ బ్రాండెడ్ కుట్టు మిషన్ల పంపిణీ లాంటి అభివృద్ధి పనులు జరుగుతున్నవి అని మంత్రి తెలిపారు. ఈ మిషన్లను సద్వినియోగం చేసుకొని ముస్లిం సోదరీమణులు అభివృద్ధిలోకి రావాలని మంత్రి ఆకాంక్షించారు. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ పనులు పూర్తి చేయటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని మా సొంత నిధులు కేటాయించి కూడా పనులు చేస్తున్నామని , కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీ మరియు కిడ్స్ వరల్డ్ పార్క్ ద్వారా వచ్చే దాదాపు 50 లక్షల రూపాయల ఆదాయాన్ని ముస్లిం మైనారిటీల కొరకు ఖర్చు చేస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక బుధవారిపేటలోని దాదాపు 5 ఎకరాల స్థలాన్ని ఎం ఎస్ ఎం ఈ కి కేటాయించినట్లయితే అక్కడ చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలమని దీనివల్ల వక్స్ బోర్డు కూడా ఆదాయం వస్తుందని , ఈ సమస్యపై సరైన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి ఫరూక్ ను కోరారు. కర్నూలు అసెంబ్లీ పరిధిలో ఏవైనా మసీదు కమిటీలు , షాదీ ఖానా కమిటీలు , కాంప్లెక్స్ కమిటీలు సరిగా పని చేయకపోయినా నిస్తేజంగా ఉన్న వివరాలు తెలిపినట్లైతే వాటిని సరైన దారిలో పెట్టి ముస్లిం మైనారిటీలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. మా తండ్రిగారు కట్టించిన ఈ టీజీవి షాదీఖానా ను నాలుగు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంచారని మేము అన్ని మతాలను , అన్ని వర్గాలను సమదృష్టితో చూస్తామని , ఆదరిస్తామని , గౌరవిస్తామని అందుకే అందరికీ అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నామని , కావున మమ్మల్ని ఆదరించాలని మాకు అండగా ఉండాలని ఈ సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ కొత్తగా వస్తున్న విద్యా విధానాన్ని , విద్యను ముస్లింలు అభ్యసించాలని అప్పుడే వారి అభివృద్ధి సాధ్యమని , ముస్లింల అభివృద్దే దేశాభివృద్ధి అని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి చాలా అభివృద్ధి జరుగుతూ ఉన్నదని దాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. దాదాపు 3 లక్షల మంది కర్నూలు జిల్లాలో ముస్లింలు ఉన్నారని ప్రతి ఒక్కరూ మంచి విద్యను అభ్యసించి అభివృద్ధిలోకి రావాలని , నర్సింగ్ కోర్సులలో ఉద్యోగ అవకాశాలు చాలా ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశానికి క్రిస్టియన్ కార్పొరేషన్ ఎం.డి ఏ.శేఖర్ , జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహ పర్వీన్ , హజ్ కమిటీ మెంబర్ మన్సూర్ అలీ ఖాన్ , మైనారిటీ నాయకులు మహమ్మద్ ఖాన్ , మహబూబ్ ఖాన్ , జియావుల్ హక్ , జుబేర్ , సల్మాన్ , ఇమ్రాన్ , ఇన్చార్జులు వెంకటేష్ ,శుక్రన్ లు పాల్గొన్నారు.

# అద్భుత శిల్ప కళకు నిలయం ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం



తిరుపతి/ఒంటిమిట్ట, మార్చి10(శ్రీచక్ర):కడప జిల్లాలోని పవిత్ర క్షేత్రం ఒంటిమిట్టలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయం అద్భుత శిల్ప సంపదకు నిలయంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలోని శిల్పాలు విజయనగర కాలం శిల్పకళ వైభవాన్ని స్మరింపజేస్తాయి. ముఖ్యంగా రంగమండపంలోని యాళి స్తంభాలు దర్శనార్థులను ఆకట్టుకుంటాయి. భారీ గండశిలలను యాళి స్తంభాలుగా మలచిన తీరు శిల్పుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది.రాయల వంశ కాలంలో నిర్మితమైన అనేక ఆలయాలలో యాళి స్తంభాలు కనిపిస్తాయి. అయితే ఒంటిమిట్ట ఆలయంలో ఒక్కో స్తంభం మధ్యలో నిలువుగా ఖాళీ స్థలం ఉండి, అందులో ఒక వ్యక్తి కూర్చోగలిగే విధంగా ఉండటం ప్రత్యేకతగా నిలుస్తుంది. రంగమండపంలోని స్తంభాలపై పురాణ ఘట్టాలను ప్రతిబింబించే శిల్పాలు ఎంతో అందంగా చెక్కబడి భక్తులను మంత్రముగ్ధులను చేస్తాయి. వాటిలో రెండు స్తంభాలు సంప్రదాయ పేట్రస్ శైలిలో ప్రత్యేకంగా తీర్చిదిద్దబడి ఆకర్షణీయంగా నిలుస్తాయి.ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం చరిత్రపురాణాల ప్రకారం త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరిస్తున్న సమయంలో, సీతాదేవి దప్పిక తీర్చేందుకు భూమిలోకి బాణం సంధించగా అక్కడ నీటి బుగ్గ ఉద్భవించింది. అదే నేటి ఒంటిమిట్టలోని పవిత్ర రామతీర్థంగా భావిస్తారు.రావణ సంహారం కోసం శ్రీరాముడికి సహకరించిన జాంబవంతుడు సేవించిన శ్రీ సీతా లక్ష్మణ సమేత రామచంద్రుడే నేడు ఒంటిమిట్ట ఆలయంలో కొలువై ఉన్నారని భక్తుల విశ్వాసం. ఒకే రాతిపై శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలు చెక్కబడినందున ఈ ప్రాంతాన్ని "ఏకశిలా నగరం" అని కూడా పిలుస్తారు.ఆలయంలోని శాసనాల ప్రకారం ఈ దేవాలయ నిర్మాణం 14వ శతాబ్దంలో ప్రారంభమై 17వ శతాబ్దానికి పూర్తయింది. 1356లో బుక్కరాయలు ప్రారంభించిన ఈ నిర్మాణాన్ని అనంతరం విజయనగర రాజులు, మట్లి రాజులు అభివృద్ధి చేశారు. అంతరాలయం, రంగమండపం, మహా ప్రాంగణం, గోపురాలు వంటి నిర్మాణాలు ఈ కాలంలో నిర్మితమయ్యాయి.ఎందరో కవులకు నిలయం ఒంటిమిట్టఒంటిమిట్ట క్షేత్రం ఎన్నో మంది మహాకవులకు ప్రేరణనిచ్చిన పుణ్యభూమిగా ప్రసిద్ధి చెందింది. మహాకవి శ్రీ పోతన మాత్యులు ఇక్కడే భావగవతాన్ని తెనిగించినట్లు విశ్వసిస్తారు. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట శ్రీ కోదండరామునిపై రఘువీర శతకం రచించి అంకితం చేశారు. రామభద్రకవి రామాభ్యుదయం రచించారు.నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని అనుగ్రహంతో వరకవిగా ప్రసిద్ధి పొందారు. ఉప్పుగుండూరు వేంకటకవి దశరథరామ శతకం రచించారు. ఆంధ్రవాల్మీకిగా ప్రసిద్ధిగాంచిన వావిలికొలను సుబ్బారావు ఆంధ్రవాల్మీకి రామాయణంను రచించారు. తాళ్లపాక అన్నమయ్య శ్రీరాముని మహిమను కీర్తిస్తూ అనేక సంకీర్తనలు ఆలపించారు.2015 సెప్టెంబర్ 09న టిటిడిలో విలీనంఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయం రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉండగా, 2015 సెప్టెంబర్ 09న టిటిడిలో విలీనం అయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఒంటిమిట్టలో రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 01వ తేదీన శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చురుకుగా చేపడుతోంది.శ్రీ సీతారాముల కల్యాణం వైభవంప్రతి ఏడాది శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని టీటీడీ ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమ విధానంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర నిర్వహిస్తారు. అనంతరం అర్చకులు భగవత్ ప్రార్థనతో ప్రారంభించి విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారుతదుపరి వస్త్ర సమర్పణ, మధుపర్కం, మహాసంకల్పం, కన్యాదానం జరుగుతాయి. అనంతరం జీలకర్ర?బెల్లం, మాంగల్యపూజ, అక్షతారోపణం, మాలపరివర్తనం వంటి మంగళకార్యాలు నిర్వహించి వేదాశీర్వాదాలతో శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా ముగుస్తుంది. కల్యాణం అనంతరం భక్తులకు ముత్యాలతో కూడిన తలంబ్రాలను టీటీడీ అందజేస్తుంది.





# అన్ బిన్ సువడగల్ ఆధ్వర్యంలో...,కొత్తపాళెం హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు

## పరీక్షా సామాగ్రి పంపిణీ..,ఒత్తిడి వీడి ఉన్నత ఫలితాలు సాధించాలని పిలుపు..,

కోట : మార్చి 10 (శ్రీ చక్ర):పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని కొత్తపాళెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'అన్ బిన్ సువడుగల్' సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, స్టేషనరీ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మీజూరు మాధవ్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో అనవసర ఆందోళనకు గురికావద్దని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. భయాన్ని వదిలి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. 'అన్ బిన్ సువడుగల్' సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు తమ వంతు సహాయంగా ఈ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు.కష్టపడి చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ గిరిధర్,ఉపాధ్యాయులు రాంబాబు, రోశయ్య,మేఘనాథ్,వరమేశ్వరి,బహుజన ఐక్య వేదిక నాయకులు మీదురు.శ్రీనివాసులు,మీజూరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లపై ప్రజలు పూర్తిస్థాయి సంతృప్తి చెందాలి నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, మార్చి 10 (శ్రీచక్ర): నగరంలోని 5 అన్న క్యాంటిన్ల నిర్వహణపై ప్రజలు పూర్తి స్థాయి సంతృప్తి చెందాలని, వాటి సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం ఆయన పాత బస్టాండ్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, ప్రజలకు అందించే భోజనం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై ఆరా తీశారు. అనంతరం నోడల్ అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. క్యాంటీన్లలో అందించే ఆహారం తాజాగా, శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భోజన తయారీ నుంచి పంపిణీ వరకు అన్ని ప్రక్రియలను నోడల్ అధికారులు ప్రతిరోజు పరిశీలించి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్వచ్ఛత పనులు, తాగునీరు వంటి అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ సేవలను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.

## ప్రజల సహకారంతో నగరానికి ప్రత్యేక గుర్తింపు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, మార్చి 10 (శ్రీచక్ర): నగర ప్రజల సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధించి జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లతో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 100 శాతం చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని, వాణిజ్య దుకాణాల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకునేలా వ్యాపారస్తులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వార్డులో కనీసం 100 గృహాలు హోం కంపోస్టింగ్ చేపట్టేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ బృందం,శానిటేషన్ సిబ్బంది సంయుక్తంగా 300 ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వాహనాల మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని, ముఖ్యమైన బ్లాక్ స్పాట్స్‌ల వద్ద మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు వైపు నుండి శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వెళ్లే భక్తులు ఓవర్‌లోడ్‌తో వాహనాలపై ప్రయాణించకండి

### భక్తుల క్షేమమే ప్రధాన లక్ష్యం... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, మార్చి 10 (శ్రీచక్ర): మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి కర్నూలు జిల్లా మీదుగా శ్రీశైలం వెళ్లే భక్తులు వాహనాల్లో ఓవర్‌లోడ్‌తో ప్రయాణించకూడదని, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. శ్రీశైలం దేవస్థానాన్ని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు వెళ్తున్న నేపథ్యంలో కొన్ని వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కించుకొని ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు మరియు ఇతర చిన్న వాహనాల్లో ఓవర్‌లోడ్‌గా ప్రయాణించడం వల్ల ప్రాణాపాయం కలగవచ్చని హెచ్చరించారు.భక్తులు క్రింది సూచనలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. భక్తులకు సూచనలు వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదు (ఓవర్‌లోడ్‌తో ప్రయాణించవద్దు). డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలి. వాహనం నడిపేటప్పుడు వేగం నియంత్రణలో ఉంచి ప్రమాదాలకు దూరంగా ఉండాలి. అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకుండా కొంతసేపు విశ్రాంతి తీసుకుని ప్రయాణం కొనసాగించాలి. ప్రయాణ సమయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా లేదా రోడ్డు ప్రమాదాలు జరిగినా వెంటనే సమీప పోలీసులను సంప్రదించాలి. భక్తుల భద్రత కోసం పోలీసు అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించి పోలీసులకు సహకరించాలి. భక్తుల క్షేమమే పోలీసు శాఖకు ప్రధాన లక్ష్యమని , భక్తులు పోలీసులకు సహకరించి సురక్షితంగా ప్రయాణించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.ఓవర్ లోడింగ్ కేసులు 2025లో 401 కేసులు , 2026 లో ఫిబ్రవరి వరకు 43 కేసులు నమోదు చేయడం జరిగిందని కర్నూలు ఎస్పీ తెలిపారు.



# ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆరోగ్యం పట్ల ముందు జాగ్రత్త చాలా అవసరం**

**పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్**





కర్నూలు , మార్చి 10 (శ్రీచక్ర): ప్రభుత్వం ఇస్తున్న అన్ని వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని , ఆరోగ్యం పట్ల ముందు జాగ్రత్త అవసరమని మంత్రి టి జి భరత్ హెచ్ పి వి టీకా ప్రారంభ కార్యక్రమంలో తెలియజేశారు.మంగళవారంఉదయంఏ–క్యాంప్ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణ కు ఏర్పాటు చేసిన హెచ్ పి వి ( హుమెన్ పాపిలోమ వైరస్ ) టీకా ప్రారంభోత్సవ కార్యక్రమ సమావేశంలో పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పాల్గొని ప్రభుత్వం ఇస్తున్న అన్ని వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఆరోగ్యం పట్ల ముందు జాగ్రత్త చాలా అవసరమని తెలిపారు.14 సంవత్సరాల వయస్సు మొదలు అయ్యి 15 సంవత్సరాల లోపల వయసు గల అమ్మాయిలకు మాత్రమే నాలుగు వేల రూపాయల ఖరీదు చేసే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను నివారించే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని దీని గురించి అందరికీ తెలియజేయాలని సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. ఈ టీకాను అన్ని విధాల పరీక్షలు జరిపి 96% సక్సెస్ రేటు తో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చిందని , దీనిని ఈ వయసు వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని గత నెల 28వ తారీఖున దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్ లో మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభించారని తెలియజేశారు. జిల్లాలో దాదాపు 30 వేల మందికి టీకా వేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొని మాట్లాడుతూ మనలో రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి అవసరమైన టీకాలు , మందులు మనం అవసరం మేరకు వాడాలని తెలుపుతూ కోవిడ్–19 సమయంలో రోగ నిరోధకానికి గాను టీకాలు మనం తీసుకున్నామని గుర్తు చేశారు. అలాగే ఈ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నివారించడానికి అన్ని వైద్య పరీక్షలు జరిగిన తర్వాత తీసుకుని వచ్చిన ఈ టీకాను అమ్మాయిలు సరియైన వయసులో తీసుకోవలసిన అవసరం ఉన్నదని కావున తప్పక తీసుకొని తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓడాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ...ఈ టీకాఒక డోస్ మాత్రమే వేయించుకోవాలని , ఈ టీకాను పాఠశాలలో వేయరని కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కేవలం ఆ వయసు వారికి మాత్రమే ఉచితంగా వేయడం జరుగుతుందని , జిల్లాలో దాదాపు 30 వేల మందికి టీకా వేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు. ఈ సమావేశానికి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమ , ఆసుపత్రి సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేయాలి:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్






కర్నూలు, మార్చి 10 (శ్రీచక్ర): బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ) సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రాప్ లోన్స్, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ ఇవ్వడంలో పురోగతి బాగానే సాధించారన్నారు. కానీ , అగ్రికల్చర్ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించి 27 శాతం మాత్రమే రుణాలు మంజూరు చేశారని, గ్రామాల్లో వ్యవసాయ పరికరాలు అవసరమైన రైతులను గుర్తించి వారికి లోన్ లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ కి సంబంధించి కూడా 22 శాతం మాత్రమే రుణాలు ఇచ్చారని, రుణాలు మంజూరు చేసి రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఎంఎస్ఎంఈ లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్ నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్నాయని, లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత బ్యాంక్ వారిని ఆదేశించారు. జిల్లా అభివృద్ధిలో పాడి పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పశు సంవర్థక శాఖ మరియు డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో పని చేసి స్వయం సహాయక సంఘాల (ఎస్హెచ్జీ) మహిళలను ప్రోత్సహిస్తూ పాడి, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం వంటి జీవనోపాధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. సంబంధిత కార్యక్రమాలకు అవసరమైన రుణాలను బ్యాంకులు ప్రాధాన్యతతో మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడం లో వెనుక బడి ఉన్నారని, ఈ అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోని రుణాలు మంజూరు చేయించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పీఎంఎగ్పీ కింద పెండింగ్ లో ఉన్న పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని జేసీ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. ఖఓఈఓఇ పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చేనేతలకు ఇచ్చే ముద్ర రుణాలను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా రుణాల విషయంలో బ్యాంకుల పనితీరు మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పి.ఎమ్. సూర్యఘర్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తుదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా వివిధ శాఖల ద్వారా సబ్మిట్ చేసిన డెఫ్ అకౌంట్ లను యాక్టివేట్ చేయడంలో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, త్వరితగతిన యాక్టివేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.సమావేశంలో ఎల్ డి ఎం రామచంద్ర రావు, ఆర్బిఐ లీడ్ బ్యాంక్ ఆఫీసర్ రామకృష్ణ , నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ గౌతమ్, సిబిఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ పుష్ప కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి హేమంత్ కుమార్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్ ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా అభివృద్ధికి అవసరమైన రంగాలకు బ్యాంకులు సమర్థవంతంగా రుణాలు అందించాలి:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు, మార్చి 10 (శ్రీచక్ర): జిల్లా అభివృద్ధికి అవసరమైన రంగాలలో బ్యాంకులు సమర్థవంతంగా రుణాలు అందించి రైతులు, వ్యాపారులు, యువత మరియు ఇతర లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నాబార్డు వారు 2026?27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు మరియు ఇతర ప్రాధాన్య రంగాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్ ) రూపొందించిన 2026–27 ఆర్థిక సంవత్సరపు పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పీఎల్పీ ) పుస్తకాన్ని ఈరోజు ఆవిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలోని వివిధ రంగాలలో ఉన్న అభివృద్ధి అవకాశాలను విశ్లేషించి, వాటి ఆధారంగా బ్యాంకులు అందించగల రుణ సామర్థ్యాన్ని ఈ నివేదికలో అంచనా వేశారన్నారు. ×రంగాల వారీగా రుణ అంచనాల వివరాలు2026–27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా మొత్తం ప్రాధాన్య రంగాల రుణ సామర్థ్యాన్ని రూ.14,740.65 కోట్లుగా (రూ. 14,74,065 లక్షలు) నాబార్డ్ అంచనా వేసిందన్నారు. దీనిలో ప్రధాన వాటా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయన్నారు. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు రూ. 9,283.49 కోట్లుగా (9,28,349.65 లక్షలు). సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (ఓఓఇ) లకు రూ.3,653.62 కోట్లుగా (రూ.3,65,362.50 లక్షలు). విద్యా రుణాలు ? రూ. 203.17 కోట్లుగా (రూ. 20,317.50 లక్షలు). గృహ నిర్మాణ రుణాలు ? రూ. 287.98 కోట్లుగా (రూ. 28,798.00 లక్షలు). పునరుత్పాదక ఇంధన రంగం ?రూ 96.20 కోట్లుగా (రూ. 9,620.94 లక్షలు). సామాజిక మౌలిక వసతులు ? రూ. 13.12 కోట్లుగా (రూ. 1,312.00 లక్షలు). ఎగుమతి రుణాలు ? రూ. 1.80 కోట్లుగా (రూ. 180.00 లక్షలు). ఇతర రంగాలు ? రూ. 1201.25 కోట్లుగా (రూ.1,20,125.00 లక్షలు)ఈ పీఎల్పీ నివేదిక ఆధారంగా, జిల్లాలోని బ్యాంకులు మరియు ప్రభుత్వ శాఖల సమన్వయంతో స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ ‘ కమిటీ(స్లెబ్స్ ) 2026 ఏప్రిల్ నెలలో 2026?27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా క్రెడిట్ ప్లాన్ (డిస్ట్రిక్ట్ క్రెడిట్ ప్లాన్? డిసిపి) ను నాబార్డు వారు రూపొందించారన్నారు. కార్యక్రమంలో ఎల్ డి ఎం రామచంద్ర రావు, ఆర్బిఐ లీడ్ బ్యాంక్ ఆఫీసర్ రామకృష్ణ , నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ గౌతమ్, సిబిఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ పుష్ప కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

## బ్యాంక్ పేరుతో వచ్చే అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజీలను నమ్మవద్దు:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు, మార్చి 10 (శ్రీచక్ర): బ్యాంక్ పేరుతో వచ్చే అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజీలను నమ్మవద్దని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజల్లో డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించేందుకు గాను మార్చి 9 నుండి 13 వరకు నిర్వహించనున్న డిజిటల్ పేమెంట్స్ అవగాహనకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీ ) తయారు చేసిన ప్రజా అవగాహన పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపులు వేగవంతంగా, సురక్షితంగా ఉండే విధానమని అయితే ప్రజలు ఓటీపీ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదన్నారు. బ్యాంక్ పేరుతో వచ్చే అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజీలను నమ్మవద్దన్నారు. సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అధికారిక బ్యాంకింగ్ యాప్స్ మరియు నమ్మకమైన వెబ్సైట్ల ద్వారానే లావాదేవీలు చేయాలని జాయింట్ కలెక్టర్ ప్రజలకు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే బ్యాంక్ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సంబంధిత కార్యక్రమం ద్వారా ప్రజల్లో డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్ డి ఎం రామచంద్ర రావు, ఆర్బిఐ లీడ్ బ్యాంక్ ఆఫీసర్ రామకృష్ణ , నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ గౌతమ్, సిబిఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ పుష్ప కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# మహిళ సచివాలయ సిబ్బందిని సన్మానించిన బిజెపి నాయకులు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మద్యాల లక్ష్మీదేవి



మార్కాపురం మార్చి 10 (శ్రీ చక్రం)మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నాలుగో.వార్డ్.నాలుగు .సచివాలయం మహిళ సిబ్బంది న.హెల్త్ డిపార్టుం చెందిన ఠ్ సుశీల కి సచివాలయం సిబ్బంది శ్రావణి కి వార్డులో.ఉన్న .ఉన్న.మహిళలందరూ కలి ఘనంగా.సన్మానం చేయడం జరిగింది కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి మద్దెల లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .వేరే దేశంలో పుట్టి మనదేశంలో వచ్చి న మదర్ తెరిసా మహిళా లోకానికి ఆదర్శంగా అన్నిచాలని. అలాగే ఈరోజు మన దేశం యొక్క మొట్టమొదటి.మహిళా.పంతులమ్మగా పేరు తెచ్చుకున్న వీర వనిత సావిత్రిబాయి పూలేవర్ధంతి.కార్యక్రమాన్ని.భరించుకుంటూ ఆమె మహిళా లోకానికి ఆదర్శమని అలాగే ఝాన్సీ లక్ష్మీబాయి ఎంతోమంది ఈగడ్డ మీద జన్మించి వీర విదుదలుగా పేరు వ్యాఖ్యతలు పొందాలని...వారిని. స్మరించుకుంటూ వారి.గుర్తులుగా ప్రజలకు సేవ చేసే పారిశుధ్య కార్మికులకు మరియు సచివాలయ సిబ్బందికి ఇలా.రోజుకు.కొంతమంది .మహిళలకు.ఘనంగా.సన్మానించడం జరిగిందని బిజెపి మహిళా నేత మద్య లక్ష్మీ తెలియజేశారు ఈ .కార్యక్రమంలో రాములమ్మ మాధవి విజయ లమ్మ కోటమ్మ వార్డులో ఉన్న మహిళలు పెద్ద ఎత్తున.పాల్గొని .మహిళా.దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘన నివాళి అర్పించినమాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డినేటి మహిళలకు ఆదర్శం సావిత్రి బాయి జీవితం



మార్కాపురం మార్చి 10 ( శ్రీ చక్ర)మార్కాపురం సామాజిక ఉద్యమ కాని శ్రీమతి.సావిత్రి భాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూభారతీయ సామాజిక ఉద్యమ కారిణి, భారత తొలి ఉపాధ్యాయిని మరియు రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారని కొనియాడారు.

## పారిశుద్ధ.కార్మికులను.సన్మానించిన బిజెపి నాయకులు



మార్కాపురం మార్చి 10 (శ్రీ చక్ర)మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు బిజెపి నాయకులు శాసనము సరోజిని మరియు బొంతల కృష్ణ వారిఆధ్వర్యంలో దేవస్థానంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారికి శాలువా కప్పి పసుపు కుంకుమలు అందజేసి మహిళా దినోత్సవ. శుభాకాంక్షలు తెలియజేయడంజరిగిందిఅనంతరంస్వామివారినిదర్శించుకునితీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగింది అనంతరం స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది

**ఆర్ టి ఈ ( ఖీఇ) 25% కోటా అడ్మిషన్ల కోసం వెబ్‌సైట్ పనిచేయడం లేదని ఆందోళన**

**ఎంఈఓ కు వినతి పత్రం అందజేసివెంటనే.సమస్య..పరిష్కరించాలన్న బీజేవైఎం డిమాండ్**

మార్కాపురం మార్చి 10 ( శ్రీ చక్ర)మార్కాపురం.ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఇఘా).మరియు.ఇతర.వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యా హక్కు చట్టం (ఖీఇ ౦ఇ-బి) ప్రకారం 25 శాతం సీట్లను కేటాయి ్ు ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం.ఉపయోగించే.ఇబవ. జీజూ.ఐనీల.తిని వెబ్‌సైట్ పనిచేయకపోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేవైఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి కమల్.గుప్తా.తెలిపారు.ఈ .సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో.ఇఘా, ఎస్సీ ఎస్టీ మరియు ఇతర వెనుకబడిన వర్గాల పిల్లలకు 25 శాతం సీట్లు రిజర్వ్ చేయబడ్డాయని అన్నారు. ఈ.సీట్లకు.దరఖాస్తు.చేసుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ గత పది రోజులుగా సరిగా పనిచేయడం లేదని తెలిపారు.దీని వల్ల ఇప్పటివరకు ఒక్క దరఖాస్తుదారుడూ సరిగా నమోదు చేసుకోలేకపోయారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు కావలసిన పాఠశాలలను ఎంపిక చేసుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆయన ఆందోళన.వ్యక్తం.చేశారు..అదనంగా, దరఖాస్తుల చివరి తేదీ మార్చి 10 సమీపిస్తున్న నేపథ్యంలో వెంటనే సాంకేతిక సమస్యలను పరిష్కరించి వెబ్‌సైట్‌ను సరిగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను కమల్ గుప్తా కోరారు. పేద మరియు వెనుకబడిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం సమర్థంగా అమలు కావాలంటే, ఆన్‌లైన్ వ్యవస్థలో ఉన్న లోపాలను తక్షణమే సరిచేయాలని దరఖాస్తు చేసుకునేందుకు మరొక అవకాశం కల్పించాలని విద్యాశాఖ అధికారులకు.ఆయన విజ్ఞప్తి చేశారు

# తగ్గేది లేదంటున్న కొలికపూడి

విజయవాడ, మార్చి 10, టీడీపీలో కొలికపూడి చిచ్చు తగ్గడం లేదు. అమరావతి ఉద్యమకారుడు ఇప్పుడు టీడీపీకి మింగుడుపడని నేతగా మారారు. విజయవాడ ఎంపీని చూపించి ఆయన టీడీపీని టార్గెట్ చేస్తున్నారన్న ఆగ్రహం కనిపిస్తోంది.తెలుగుదేశం పార్టీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ప్రస్తుతం ఒక పెను తుఫానును సృష్టిస్తోంది. అమరావతి పరిరక్షణ ఉద్యమం నుండి పుట్టిన నాయకుడిగా, చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆయన, ఇప్పుడు అదే పార్టీకి అతిపెద్ద సమస్యగా పరిణమించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తో విభేదాలను సాకుగా చూపుతూ, ఆయన సాగిస్తున్న విమర్శలు నేరుగా



పార్టీ ప్రతిష్ఠనే దెబ్బతీస్తున్నాయని ఆ పార్టీ అగ్రనేతలు మండి పడుతున్నా ఏమీ చేయలేకపోతున్నారు. అమరావతి ఉద్యమ సమయంలో పోరాట పటిమను చూసి, స్థానిక నేతల వ్యతిరేకత ఉన్నప్పటికీ తిరువూరు నుంచి చంద్రబాబు ఆయనకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు. అయితే, గెలిచిన నాటి నుండి కొలికపూడి తన బాణాలను ప్రత్యర్థులపై కాకుండా సొంత పార్టీ నేతలపైనే గురిపెడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో లేని భయం ఇప్పుడు ఉందంటూ ఆయన చేస్తున్న వ్యాఖ్యలు టీడీపీకి తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఇది కేవలం ఎంపీతో ఉన్న పట్టింపుల వల్ల చేస్తున్న విమర్శలు కాదని, పార్టీని టార్గెట్ చేయడమే ఆయన ప్రధాన లక్ష్యమని కేడర్ భావిస్తోందిఅమరావతి ఉద్యమానికి ముందు కొలికపూడి వైసీపీ సానుభూతిపరుడిగా ఉండేవారన్న గతాన్ని ఇప్పుడు టీడీపీ శ్రేణులు గుర్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఆయన అనుసరిస్తున్న తీరును బట్టి, ఆయనను జగన్ కోవర్ట్ గా సోషల్ మీడియాలోనూ, అంతర్గత చర్చల్లోనూ సంబోధించడం మొదలైంది. జగన్ హయాంలో రక్షణ ఉందని, ఇప్పుడు బెదిరింపులు వస్తున్నాయని ఆయన అనడం వెనుక లోతైన రాజకీయ అర్థం ఉందని, ఇది ప్రత్యర్థులకు ఆయుధాలను అందించడమేనని పార్టీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఇంత వివాదం జరుగుతున్నా నారా లోకేష్ ఆయనను విందుకు ఆహ్వానించడం, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నచ్చజెప్పే ప్రయత్నం చేయడం వెనుక బలమైన కారణాలు ఉండవచ్చునని చెబుతున్నారు. ఒక దళిత ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకుంటే అది వర్గపరంగా తప్పుడు సంకేతాలు వెళ్తుందనే ఆందోళన ఒకటైతే, అమరావతి ఉద్యమకారుడిగా ఆయనకున్న గుర్తింపు వల్ల వెంటనే చర్యలు తీసుకోవడానికి అధిష్ఠానం వెనుకాడుతోందని చెబుతున్నారు. ఈ వెసులుబాటుతో ఆయన పార్టీ క్రమశిక్షణను గాడి తప్పిస్తున్నారన్న విమర్శలు కూడా వస్తున్నాయికొలికపూడి వైఖరి వల్ల పార్టీ క్యాడర్ నైతిక స్థైర్యం దెబ్బతింటోంది. ఒక ఎమ్మెల్యే బహిరంగంగా పార్టీ విధానాలను తప్పుబట్టడం క్రమశిక్షణారాహిత్యానికి పరాకాష్ట అని క్షేత్రస్థాయి కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. చర్యలు తీసుకుంటే ఆయనను బాధితుడిగా చూపి ప్రతిపక్షం రాజకీయం చేసే అవకాశం ఉన్నప్పటికీ, తీసుకోకపోతే అంతర్గత నష్టం మరింత పెరిగే ప్రమాదం ఉంది. పార్టీ కన్నా ఎవరూ ఎక్కువ కాదని నిరూపించాల్సిన బాధ్యత ఇప్పుడు చంద్రబాబు నాయుడిపైనే ఉంది. ఎప్పటికప్పుడు ఆయన అంతా సర్దుబాటు అయిందన చెబుతున్నప్పటికీ ఒక్క రోజు కూడా ఈ సర్దుబాటు ఉండటం లేదు.

# అద్భుత శిల్ప కళకు నిలయం

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం

తిరుపతి / ఒంటిమిట్ట, 10 మార్చి కడప జిల్లాలోని పవిత్ర క్షేత్రం ఒంటిమిట్టలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయం అద్భుత శిల్ప సంపదకు నిలయంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలోని శిల్పాలు విజయనగర కాలం శిల్పకళ వైభవాన్ని స్మరింపజేస్తాయి. ముఖ్యంగా రంగమండపంలోని యాళి స్తంభాలు దర్శనార్థులను ఆకట్టుకుంటాయి. భారీ గండశిలలను యాళి స్తంభాలుగా మలచిన తీరు శిల్పుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది.రాయల వంశ కాలంలో నిర్మితమైన అనేక ఆలయాలలో యాళి స్తంభాలు కనిపిస్తాయి. అయితే ఒంటిమిట్ట ఆలయంలో ఒక్కో స్తంభం మధ్యలో నిలువుగా ఖాళీ స్థలం ఉండి, అందులో ఒక వ్యక్తి కూర్చోగలిగే విధంగా ఉండటం ప్రత్యేకతగా నిలుస్తుంది. రంగమండపంలోని స్తంభాలపై పురాణ ఘట్టాలను ప్రతిబింబించే శిల్పాలు ఎంతో అందంగా చెక్కబడి భక్తులను మంత్రముగ్ధులను చేస్తాయి. వాటిలో రెండు స్తంభాలు సంప్రదాయ పేట్రస్ శైలిలో ప్రత్యేకంగా తీర్చిదిద్దబడి ఆకర్షణీయంగా నిలుస్తాయి.ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం చరిత్రపురాణాల ప్రకారం త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరిస్తున్న సమయంలో, సీతాదేవి దప్పిక తీర్చేందుకు భూమిలోకి బాణం సంధించగా అక్కడ నీటి బుగ్గ ఉద్భవించింది. అదే నేటి ఒంటిమిట్టలోని పవిత్ర రామతీర్థంగా భావిస్తారు.రావణ సంహారం కోసం శ్రీరాముడికి సహకరించిన జాంబవంతుడు సేవించిన శ్రీ సీతా లక్ష్మణ సమేత రామచంద్రుడే నేడు ఒంటిమిట్ట ఆలయంలో కొలువై ఉన్నారని భక్తుల విశ్వాసం. ఒకే రాతిపై శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలు చెక్కబడినందున ఈ ప్రాంతాన్ని "ఏకశిలా నగరం" అని కూడా పిలుస్తారు.ఆలయంలోని శాసనాల ప్రకారం ఈ దేవాలయ నిర్మాణం 14వ శతాబ్దంలో ప్రారంభమై 17వ శతాబ్దానికి పూర్తయింది. 1356లో బుక్కరాయలు ప్రారంభించిన ఈ నిర్మాణాన్ని అనంతరం విజయనగర రాజులు, మట్లి రాజులు అభివృద్ధి చేశారు. అంతరాలయం, రంగమండపం, మహా ప్రాంగణం, గోపురాలు వంటి నిర్మాణాలు ఈ కాలంలో నిర్మితమయ్యాయి.

# పరాకామణిలో బంగారం దొంగతనంపై సాక్షి కథనం పూర్తిగా అసత్యం

తిరుమల, 2026 మార్చి 10తిరుమల శ్రీవారి ఆలయంలోని పరాకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగిందని ఈరోజు సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అసత్యం. వాస్తవాలను వక్రీకరించి రాసిన ఈ కథనాన్ని టీటీడీ తీవ్రంగా ఖండిస్తోంది.వాస్తవానికి, 2025 జనవరి 11న పరాకామణిలో విధులు నిర్వహిస్తున్న ఏబీరిపోస్ సంస్థకు చెందిన ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెంచలయ్య అనే వ్యక్తి 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు ప్రయత్నించినప్పుడు టీటీడీ విజిలెన్స్ మరియు సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా స్పందించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ వ్యక్తి ఆ బంగారు బిస్కెట్‌ను ఖాళీగా ఉన్న స్టీల్ హుండీ ట్రాలీలోని పైపు రంధ్రంలో దాచిపెట్టినట్లు సాధారణ భద్రతా తనిఖీలలో గుర్తించారు. ఈ ఘటన సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా నమోదైంది. దాని ఆధారాలు కూడా కోర్టుకు సమర్పించబడ్డాయి.ఈ ఘటనపై టీటీడీ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు మేరకు తిరుమల 1 టౌన్ పోలీస్ స్టేషన్ వారు అతీ.ఔనీ.02/2025, ఃౌ సెక్షన్ 316(5) కింద నాన్–బెయిలబుల్ కేసు నమోదు చేసి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి 2025 జనవరి 13న నిందితుడిని కోర్టుకు హాజరు పరచగా న్యాయస్థానం అతన్ని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. నిందితుడు సుమారు 30 రోజులు జ్యుడిషియల్ కస్టడీలో ఉండడం జరిగింది.పోలీసు వారి సమాచారం ప్రకారం సీసీటీవీ ఫుటేజీ సహా అన్ని డిజిటల్ ఆధారాలను 65(ః) ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం ధృవీకరించి కోర్టుకు సమర్పించడం జరిగింది.పోలీసుల దర్యాప్తులో భాగంగా నిందితుడి ఇంటి వద్ద మరియు ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా ఘటన స్థలంలో 100 గ్రాముల బంగారు బిస్కెట్, ఇంటి సోదాల్లో 555.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 157 గ్రాముల వెండి వస్తువులు, పోలీసు కస్టడీలో అదనంగా 76 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ప్రముఖ జ్యువెలరీ దుకాణాల్లో బంగారం మార్పిడి చేసిన ఇన్వాయిస్ రసీదులు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో భాగంగా 12 మంది సాక్షులను విచారించి, నిందితుడి ఆర్థిక లావాదేవీలు, బ్యాంకుల్లో బంగారం ముట్టజెప్పిన వివరాలు, ఆస్తులు, బినామి లావాదేవీలు తదితర అంశాలను కూడా పరిశీలించారు. ఈ ఘటనపై అన్ని ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయబడింది. ప్రస్తుతం ఈ కేసు అఅ ఔనీ.309/2025గా న్యాయస్థానంలో విచారణలో ఉంది. తదుపరి విచారణ 2026 ఏప్రిల్ 13న జరగనుంది.చోరీ మరియు అరెస్టుకు సంబంధించిన సదరు విషయాలను అన్ని ప్రసార మాధ్యమాల్లో (ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషియల్ మీడియాలో) నూ కవర్ చేయబడింది.ఈ సంఘటనలో టీటీడీ విజిలెన్స్ మరియు భద్రతా సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడిని వెంటనే పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ ఈ సంఘటనను వక్రీకరించి పరాకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగినట్లు, కోట్ల విలువైన బంగారం మాయమైందన్నట్లు ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారం. శ్రీవారి ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా భక్తుల్లో అనవసర అపోహలు కలిగించే విధంగా నిరాధార కథనాలు ప్రచురించడం భావ్యం కాదు.పరాకామణి ప్రక్రియలో బహుళస్థాయి భద్రతా వ్యవస్థ, కఠిన నియంత్రణ విధానాలు, సీసీటీవీ పర్యవేక్షణ అమలులో ఉన్నాయని టీటీడీ స్పష్టం చేస్తోంది. కాబట్టి భక్తులు అసత్య ప్రచారాలను నమ్మవద్దని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# జనసేన ఆవిర్భావదినోత్సవ సభ రద్దు

గుంటూరు మార్చి 10, ప్రతి ఏడాది జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు ఎంత గ్రాండ్ గా చేస్తారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లక్షల సంఖ్యలో కార్యకర్తలను పోగు చేసి, కనీవినీ ఎరుగని రీతిలో ఈ సభని నిర్వహిస్తూ రావడం ఆనవాయితీగా మారింది . ఈ ఏడాది కూడా ఈ సభని గ్రాండ్ గా నిర్వహించాలని అనుకున్నారు. ఈ సభకు 'జెన్ జీ ' అని పేరు కూడా పెట్టాలని అనుకున్నారు. గత ఏడాది లాగానే , ఈ ఏడాది కూడా పిఠాపురం లోనే ఈ బహిరంగ సభని నిర్వహించడానికి ప్లాన్ చేశారు. కానీ ఇప్పుడు ఆ ఆలోచనని పూర్తిగా పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. కారణం బిజీ షెడ్యూల్స్ వల్ల అని తెలుస్తోంది. ఆయన హీరో గా నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్ ' చిత్రం ఈ నెల 19 న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుందిఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గత మూడు రోజుల నుండి ఈ సినిమాకు సంబందించిన డబ్బింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. అంతే కాకుండా ప్రీ రిలీజ్ ఈవెంట్ ని ఈ నెల 15 న హైదరాబాద్ లోని యూసఫ్ గూడా పెరేడ్ గ్రౌండ్స్ లో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు. బాగా టైట్ షెడ్యూల్ , పైగా సభకు ఎలాంటి ఏర్పాట్లు కూడా ప్రీ ప్లాన్ గా చేసుకోలేదు. అందుకే ప్రస్తుతానికి భారీ బహిరంగ సభని రద్దు చెయ్యాలని నిర్ణయించుకున్నారట. ముందుగా పార్టీ సభ్యత్వ కార్యక్రమం పై ఫుల్ ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇప్పటికే 14 లక్షల మంది పార్టీ సభ్యత్వాలను తీసుకోగా, ఈ విడత ఎట్టి పరిస్థితిలోనూ 20 లక్షల సభ్యత్వాలను దాటించే ప్లాన్ లో ఉన్నారట. ఈసారి ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడానికి కారణం ఎన్నికల సమయానికి 50 లక్షల సభ్యత్వాలను ఎట్టి పరిస్థితిలో అవ్వాలని అట. మరి ఆ టార్గెట్ ని చేరుకుంటుందో లేదో చూడాలి. అయితే అభిమానులు ఆవిర్భావ దినోత్సవం సభ రద్దు అయ్యినందుకు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నామని, పార్టీ క్యాడర్ లో మంచి జోష్ ని నింపే కార్యక్రమం అని అంటున్నారు.

# కాపు కాసేవారెవరు...

ఏలూరు మార్చి 10, ఏపీ రాజకీయాల్లో కులం అనేది కీలకం. కుల సమీకరణలే ఈ రాష్ట్రంలో ప్రధానంగా కీలక భూమిక పోషిస్తాయి. ముఖ్యంగా కాపు సామాజిక వర్గం ఎటు ఉంటే అటు మొగ్గు ఉంటుంది. ఆ పార్టీ అధికారానికి చేరువ అవుతుంది. అందుకే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి కాపు సామాజిక వర్గం ఈక్వేషన్స్ తెరపైకి వస్తాయి. మొన్నటి ఎన్నికల్లో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి భారీ ప్లాన్ వేశారు. కాపు నేతలను అడ్డం పెట్టుకుని పవన్ కళ్యాణ్ ఇమేజ్ ను డామేజ్ చేయాలని చూశారు. తద్వారా కాపు సామాజిక వర్గం ఓట్లను చీల్చాలని చూశారు. కానీ అది ఎంత మాత్రం వర్కౌట్ కాలేదు. తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ డ్యామేజ్ చేసింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ ఓటమికి అదే ప్రధాన కారణం.సరిగ్గా ఎన్నికలకు ముందు ముద్రగడ పద్మనాభం(లాంటి కాపు నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రప్పించారు. పవన్ కళ్యాణ్ పై దారుణ విమర్శలు చేయించారు జగన్. కానీ క్షేత్రస్థాయిలో జగన్ వేసిన ఈ ప్లాన్ లు అన్ని అట్టర్ ప్లాఫ్ అయ్యాయి. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం అత్యంత చాకచక్యంగా వ్యవహరించి తాను అనుకున్నది సాధించారు. ఒక ప్లాన్ లో భాగంగానే ముద్రగడ పద్మనాభాన్ని అస్త్రంగా ప్రయోగించారు జగన్. కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభంతో విమర్శలు చేయిస్తే ఆ సామాజిక వర్గంలో చీలిక వస్తుందని అనుకున్నారు. పవన్ కళ్యాణ్ అంటే ఒక నటుడిగా, ప్యాకేజీ స్టార్ గా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అక్కడే జగన్ ప్రణాళిక విడిసి కొట్టింది. ముద్రగడ లాంటి సీనియర్ నేత తన స్థాయిని మరిచి పవన్ పై విమర్శలు చేయడాన్ని కాపు యువత తట్టుకోలేకపోయింది. పైగా పవన్ కళ్యాణ్ ను ఓడించకపోతే తన పేరును పద్మనాభ రెడ్డి గా మార్చుకుంటానని సవాల్ చేయడం కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు.ప్రస్తుతం కూడా కాపు సామాజిక వర్గంలో చీలిక తేవాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక. ఎన్నెన్నో రెచ్చగొట్టే ప్రకటనలు వైసీపీ కాపు నేతల నుంచి వస్తున్నాయి. కానీ పవన్ కళ్యాణ్ మాత్రమే ఎక్కడా స్పందించడం లేదు. తన లక్ష్యం నుంచి పక్కకు జరగలేదు. గత అనుభవాలను గుణపాఠాలుగా మార్చుకొని కూటమి బలోపేతం చేయడం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. జగన్ కాపు నేతలతో చేయిస్తున్న విమర్శలకు.. పవన్ తన మాటలతో సమాధానం చెప్పడం లేదు. ఓట్ల రూపంలో బుద్ధి చెబుతున్నారు. పాలు తగ్గిన పర్వాలేదు కానీ వైసీపీని గద్దె దించడమే పరమావధిగా అప్పుడు అడుగులు వేశారు. ఇప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వైసిపికి అధికారం దక్కకుండా అవసరమైతే తాను తగ్గుతానని సంకేతాలు ఇస్తున్నారు. ఇలా ఎలా చూసుకున్నా పవన్ కళ్యాణ్ ఉండగా జగన్మోహన్ రెడ్డి కాపు వ్యూహాలు అట్టర్ ప్లాఫ్ అవ్వక తప్పదు.

# పాఠశాలల అభివృద్ధికి అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత

## మంత్రి లోకేష్ ను కలిసిన ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ బచ్చు కృష్ణ కుమార్ దంపతులు

## నెల్లూరు జిల్లా బోగోలు మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.5 కోట్లు సాయం ప్రకటన

ఉండవల్లి: పేదల సాధికారతకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పీ–4 కార్యక్రమానికి నెల్లూరు జిల్లా బోగోలుకు చెందిన అమరా ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత అందించనుంది. ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసిన ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ బచ్చు కృష్ణ కుమార్ దంపతులు.. బోగోలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో విద్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.5 కోట్ల సాయం ప్రకటించారు. త్వరలో చేపట్టనున్న ఆయా అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రావాలని మంత్రిని ఆహ్వానించారు. పీ–4 కార్యక్రమంలో భాగంగా మన బడి–మన భవిష్యత్ కింద బోగోలు మండలంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులను మెరుగుపర్చనున్నారు. మన బడి– మన భవిష్యత్తు కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రవాస భారతీయులు, పూర్వవిద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. దాతల పేర్లు కూడా ఆయా పాఠశాలలకు పెట్టుకునే అవకాశం కల్పించనుంది. త్వరలోనే మన బడి – మన భవిష్యత్తు వెబ్ సైట్ ను ప్రారంభించనుంది.మరోవైపు బోగోలు మండలం కొవ్వూరుపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి రూ.5 కోట్లు, కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.5 కోట్ల సాయాన్ని అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ అందించనుంది.

# పరీక్షల టైమ్‌లో పిల్లలకు ఈ ఫుడ్స్? పెడితే.. ఫలితం మీరు కోరుకున్నట్లే..!!



పరీక్షల సీజన్ మొదలవుతోంది. ఇప్పటికే అన్ని ప్రధాన పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది. పేరెంట్స్ కు టెన్షన్ టైం మొదలైంది. అటు స్కూళ్లల్లో.. ఇటు ఇంట్లో పిల్లల పైన పరీక్షల ఒత్తిడి అన్ని రకాలుగా పెరిగిపోతుంది. ర్యాంకుల కోసం స్కూళల్లో అదే పనిగా చదివించటం సాధారణంగా మారిపోయింది. అయితే, పరీక్షలు.. ఒత్తిడి మధ్య పిల్లలకు ఎలాంటి ఆరోగ్యం మంచింది. వారికి ఏ ఆహారం శక్తిని పెంచుతోంది. మానిసికంగా బలాన్ని అందిస్తుంది. చదవటంతో పాటుగా మంచి పోషకాహారం వారు మంచి ఫలితాలు సాధించటానికి దోహదం చేస్తుంది. దీంతో.. పరీక్షల సమయం లో పిల్లలకు ఇవ్వాల్సిన ఆహారం గురించి నిపుణులు సూచనలు చేస్తున్నారు.పరీక్షల సమయంలో పిల్లల్లో ఒత్తిడిని తగ్గించడానికి తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని నిపుణులు చిస్తున్నారు. ఇందులో భాగంగా.. మార్కులు ఎక్కువగా తెచ్చుకోవాలని కండిషన్లు పెట్టొద్దని చెబుతున్నారు. దాంతోపాటు వారికి మంచి పోషకాహారం అందించాలని సూచిస్తున్నారు. పిల్లలకు ప్రత్యేకంగా వాల్?నట్స్, అవిసె గింజలు, బాదం, పొద్దుతిరుగుడు గింజలు, గుమ్మడి గింజలు వంటి వాటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్?, విటమిన్ ఇ ఉంటాయి. ఇవి జింక్?ను కూడా అందిస్తాయి. వీటి ద్వారా పిల్లలు మానసికంగా చురుగ్గా ఉంటారు. ఇక.. ఎగ్జామ్స్?టైమ్?లో పిల్లలకు ఓట్స్?కూడా బెస్ట్?ఫుడ్?అంటున్నారు నిపుణులు. ఓట్స్?లో అధిక ఫైబర్, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాలు ఉంటాయి. ఇవి శక్తిని నెమ్మదిగా రిలీజ్?చేస్తాయి. కాబట్టి పిల్లలు రోజంతా చురుగ్గా ఉంటారు. అందుకే.. వీటిని బ్రేక్?ఫాస్ట్?గా ఇస్తే మంచిదని చెబుతున్నారు. అంతేకాకుండా ఇవి ఏకాగ్రతను ప్రభావితం చేస్తాయి. తద్వారా పరీక్షల సమయంలో ఒత్తిడి లేకుండా ఉంటారు.బీర్ లబ వైన్- ఏ వయసు వారికి ఏది మంచిది..!!ఇక.. ఆకుకూరలు కూడా పిల్లలకు ఇవ్వటం ద్వారా ఇవి ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థను నిర్వహిస్తాయి. అంతేకాకుండా జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి, పిల్లలు రోజంతా చురుగ్గా ఉండడంలో సహాయం చేస్తాయి. అదే విధంగా ఫింగర్ మిల్లెట్, బజ్రా వంటి మిల్లెట్స్ కార్బోహైడ్రేట్?లతో నిండి ఉంటాయి. ఎగ్జామ్?టైంలో పిల్లలకు బెస్ట్?ఫుడ్?గా వీటిని చెప్పుకోవచ్చు. ఈ తృణధాన్యాలు అధిక ఫైబర్?తో నిండి ఉంటాయి. కాబట్టి వీటిని వివిధ వంటకాల్లో ఉపయోగించవచ్చు. ఇవి పిల్లలు చదువుపై దృష్టి పెట్టేలా ఏకాగ్రతను ప్రోత్సాహిస్తాయి. మిల్లెట్స్ పిల్లల జ్ఞావకశక్తిని, ఏకాగ్రతను మెరుగుపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటుగా చిక్?పీస్, నల్లని శనగలు, మొలక లు శరీరానికి శక్తిని అందించడంతో పాటు.. రోజంతా యాక్టివ్?గా ఉండేలా చేస్తాయి. నారింజ, ద్రాక్షపండు వంటివి విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లతో పుష్కలంగా నిండి ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి తోడ్పడతాయి. అంతే కాకుండా స్వీట్ క్రేవింగ్స్ తగ్గిస్తాయి. కాబట్టి ఎగ్జామ్స్? సమయంలో ఈ ఆహారాలను పిల్లలకు అందించడం మంచిది.

# స్పెషల్ బెల్లం అరిసెలు.. పండుగను చేసుకోండి తియ్యగా!



సంక్రాంతి పండుగ అంటేనే అందరూ పిండి వంటలలో బిజీగా ఉంటారు. ఈ పండుగలో తప్పనిసరిగా చేసే సంప్రదాయ పిండివంటలలో బెల్లం అరిసెలు ముఖ్యమైనవి. నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే అరిసెలు సంక్రాంతి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అటువంటి బెల్లం అరిసెలు ఇంట్లోనే సూపర్ టేస్టీగా ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. కావలసిన పదార్థాలు బియ్యం ? 2 కిలోలు బెల్లం ? 1¼ కిలోలు నువ్వులు ? 200 గ్రాములు ఏలకుల పొడి ? 1 టీ స్పూన్ నెయ్యి ? 2 టేబుల్ స్పూన్లు వంటనూనె ? తగినంత మరిన్ని కనుగొనండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు ట్రావెల్ గైడ్స్ సినిమా వార్తల సేవలు రాష్ట్ర వార్తలు యాప్ క్రీడా వార్తల సేవలు బియ్యపిండితో అరిసెల పిండి తయారీ విధానం ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి 12 గంటలు నీటిలో నానబెట్టాలి. ఆరు గంటలకు ఒకసారి కడిగి ఆ నీరు పారబోసి, మళ్ళీ కొత్త నీటితో నానబెట్టాలి. ఆ తర్వాత నీరు వడగట్టి, నీడలో పూర్తిగా ఆరబెట్టాలి. బియ్యం పూర్తిగా ఆరిన తర్వాత మెత్తగా పిండి చేసి జల్లెడ పట్టి ఉంచాలి. ఈ పిండి పూర్తిగా పొడిగా ఉండాలి. ఇదే మంచి అరిసెల రహస్యం. బెల్లం పాకం, అరిసెల పిండి తయారీ బెల్లాన్ని చిన్న ముక్కలుగా చేసి, కొద్దిగా నీళ్లు పోసి కరిగించాలి. వడకట్టి మళ్లీ మంటపై పెట్టి ఒక తీగ పాకం వచ్చే వరకు మరిగించాలి. పాకం సిద్ధమైన తర్వాత ఏలకుల పొడి, నెయ్యి వేసి కలపాలి. ఆ తర్వాత తయారు చేసిన బెల్లం పాకాన్ని కొద్దికొద్దిగా బియ్యపిండిలో కలుపుతూ మృదువైన ముద్దలా చేయాలి. ఈ ముద్ద చాలా గట్టిగా కూడా కాకుండా, పలుచగా కూడా కాకుండా ఉండాలి. ఖనీలివతీవట ఃఎ అరిసెలను కాల్చే విధానం ఇలా పొయ్యి వెలిగించి మంటపై కడాయిలో నూనె వేడి చేయాలి. అరచేతికి కొద్దిగా నెయ్యి. లేదా నూనె రాసుకుని, ముద్దను తీసుకుని నువ్వుల్లో ముంచి నిదానంగా రౌండ్ గా ఒత్తుకోవాలి. అరిసెల ముద్దను ప్లాస్టిక్ కవర్ మీద గానీ, బాదం ఆకుల మీద గానీ ఒత్తుకుంటే చాలా బాగా వస్తాయి. దానిని నిదానంగా నూనెలోకి జారవిడిచి మెల్లగా బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. రుచికరమైన అరిసెల కోసం చిట్కాలు కాలిన తర్వాత రెండు అరిసెల గంటెలతో మెల్లగా ఒత్తి అదనపు నూనె తీసేసి అరిసెలను ఆరబెట్టాలి. బియ్యపిండి పూర్తిగా పొడిగా ఉండాలి. బెల్లం పాకం తీగ పాకం దశలో ఉండాలి. నూనె మోస్తరు వేడి ఉండాలి. అరిసెలను నెమ్మదిగా వేయించాలి. ఈ చిట్కాలు పాటించి సంప్రదాయ పద్ధతిలో అరిసెలు చేస్తే బాగుంటాయి. బెల్లం అరిసెలే సంక్రాంతి స్పెషల్ ఇలా చేసిన బెల్లం అరిసెలు సంక్రాంతి పండుగకు మరింత తియ్యదనాన్ని ఇస్తాయి. ఇంట్లో చేసిన అరిసెలు కుటుంబ సభ్యులకు, అతిథులకు ప్రత్యేక ఆనందాన్ని ఇస్తాయి. కనుక ఈ సంక్రాంతికి ఇంట్లోనే రుచికరమైన బెల్లం అరిసెలు తయారు చేసి పండుగను మరింత మధురంగా జరుపుకోండి.

# నిద్ర పట్టక సతమతమౌతుంటే- వేరుశెనగలతో చేసిన ఈ బటర్ ట్రై చేయండి బాస్



కాలానికి అనుగుణంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన శైలి, సెల్ ఫోన్ వాడకం.. చాలామందికి నిద్రను దూరం చేస్తోంది. ఈ మధ్యకాలంలో నిద్రలేమి లేదా రాత్రిపూట తరచుగా మేల్కొనే సమస్యతో చాలామంది బాధపడుతున్నారు. దీనికి నిద్రమాత్రలు ప్రధాన పరిష్కారంగా మారాయి. దీర్ఘకాలంలో ఈ అలవాటు ఆరోగ్యానికి ఎంతమాత్రం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్రమాత్రలను ఆశ్రయించడానికి బదులుగా అందుబాటులో ఉండే ఆహార పదార్థాలతో నిద్రలేమి సమస్యను దూరం చేసుకోవచ్చు నిద్ర పట్టకపోతే ఏం చేయాలి? వేధిస్తుంటుంది. నిద్ర సమస్యలు ఉన్నవారు పీనట్ బటర్ తినవచ్చని నిపుణులు సూచించారు. పీనట్ బటర్‌లోని కొన్ని పోషకాలు మనస్సును ప్రశాంతంగా ఉంచి, మంచి నిద్రకు సహాయపడతాయి. పీనట్ బటర్‌లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి దోహదపడతాయి. పీనట్ బటర్ కార్బోహైడ్రేట్ పోషకాలు రక్తప్రసరణను క్రమబద్ధీకరిస్తాయి. చక్కెర స్థాయి హెచ్చుతగ్గులను అరికడతాయి. తద్వారా గాఢనిద్రను కలిగించడంలో సహకరిస్తాయి. ఇందులో మెగ్నీషియంను కూడా ఉంటుంది. ఈ ఖనిజం- నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. కండరాలను సడలించి, సుఖ నిద్రను కలిగిస్తుంది. పడుకోవడానికి కనీసం రెండు గంటల ముందు ఒక చెంచా పీనట్ బటర్ తీసుకోవాలి. ఇది శరీరం దానిని జీర్ణం చేసుకోవడానికి తగిన సమయం ఇస్తుంది. నిద్రపై సానుకూల ప్రభావం చూపుతుంది. పీనట్ బటర్‌లో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరం సెరోటోనిన్‌ను ఉత్పత్తి చేయడానికి తోడ్పడుతుంది. సెరోటోనిన్ మనస్సును ప్రశాంతపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. నిద్రావస్థను కలిగిస్తుంది. పీనట్స్ మొక్కల ఆధారిత ప్రోటీన్లు. రెండు టేబుల్‌స్పూన్ల పీనట్ బటర్ సుమారు ఏడు గ్రాముల ప్రోటీన్‌ను అందిస్తుంది. భోజనంలో 20-30 గ్రాములు తీసుకోవచ్చు. ఇందులో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇవి గుండె ఆరోగ్యం, మధుమేహ నియంత్రణ, జీర్ణక్రియకు సహాయపడతాయి. కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కరగని ఫైబర్, మెగ్నీషియంతో ప్రేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. స్నాక్స్, భోజనంలో ప్రోటీన్‌ను చేర్చడం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కార్బోహైడ్రేట్‌లతో పాటు ప్రోటీన్‌ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి ఒక్కసారిగా పెరగకుండా నిరోధించవచ్చు. పీనట్ బటర్‌లో కొలెస్ట్రాల్ ఉండదు. సంతృప్త, అసంతృప్త కొవ్వుల నిష్పత్తి గుండెకు మంచిది. ఇది బ్లడ్ కొలెస్ట్రాల్‌ను మెరుగుపర్చి, మంటను తగ్గించి, గుండె లయను స్థిరీకరిస్తుంది. ఇది విటమిన్లు, ఖనిజాల మిశ్రమం. రెండు టేబుల్‌స్పూన్ల పీనట్ బటర్ కాపర్, మెగ్నీషియం, మాంగనీస్, నియాసిన్, ఫాస్ఫరస్, విటమిన్ బీ6, విటమిన్ ఈ, జింక్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది.

# ఆంధ్రా స్టైల్ వంకాయ రోటిపచ్చడి .. ఇలా చేస్తే మామూలుగుండదు!

మనం తినే ఆహారంలో కూరలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. కూరలు మాత్రమే కాదు రోటిపచ్చళ్ళు కూడా అంతే ప్రధాన స్థానం ఉంటుంది. చాలామంది కూరల కంటే రోటిపచ్చళ్ళు ఇష్టంగా తింటారు. రోటి పచ్చళ్ళు మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా చేకూరుస్తాయి. ఈరోజు మనం ఆంధ్ర స్టైల్ లో వంకాయ రోటిపచ్చడి ఏవిధంగా తయారు చేయాలో తెలుసుకుందాం. వంకాయ రోటి పచ్చడితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా చేకూరుతాయి. వాటిని తెలుసుకుందాం. వంకాయ రోటి పచ్చడికి కావలసిన పదార్థాలు వంకాయలు- పావు కిలో పచ్చిమిరపకాయలు- 15 కారాన్ని బట్టి ఉప్పు- తగినంత చింతపండు- చిన్న నిమ్మకాయంత నూనె- రెండు టేబుల్ స్పూన్లు జీలకర్ర -రెండు టేబుల్ స్పూన్లు కరివేపాకు- రెండు రెమ్మలు



వెల్లుల్లి- 8 రెబ్బలు ఎండుమిరపకాయలు- 2 పోపు గింజలు -1 స్పూన్ తయారీ విధానం వంకాయలను ముందుగా ముక్కలుగా కట్ చేసి, పచ్చిమిరపకాయల తొడిమలు తీసి , స్టవ్ పైన పాన్ పెట్టి నూనె వేడి చేసి అందులో పచ్చిమిరపకాయలు వంకాయ ముక్కలను వేసి, అందులోనే కొద్దిగా చింతపండు కూడా వేసి మగ్గించాలి. ఆ తర్వాత స్టౌ ఆఫ్ చేసి వీటిని చల్లారనివ్వాలి. రోట్లో పచ్చిమిరపకాయలు వంకాయ ముక్కలను ఉప్పు, జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు. కరివేపాకు వేసి పచ్చడిగా నూరుకోవాలి. దీనిని నేరుగా గాని లేదా పోపు చేసుకుని గాని తినొచ్చు. వేడివేడి అన్నంలో నెయ్యి కాంబినేషన్ తో ఈ వంకాయ పచ్చడి వేసుకుని తింటే చాలా బాగుంటుంది. వంకాయ పచ్చడి తో ఆరోగ్య ప్రయోజనాలు కూడా చేకూరుతాయి. ఇది రుచికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. వంకాయలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. వంకాయ పచ్చడి తింటే జరిగే మేలు ఇదే వంకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వంకాయలో ఉండే పొటాషియం రక్తపోటును తగ్గిస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ షుగర్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వంకాయ మంచి ఆహారంగా పనిచేస్తుంది. చర్మానికి, జుట్టుకి ఆరోగ్యాన్ని ఇస్తుంది. శరీరం నుండి టాక్సిన్స్ ను బయటకు పంపడానికి దోహదం చేస్తుంది.

# వరుసగా 14 రోజులు పంచదార మానేస్తే.. ఊహించని ఫలితం..!!

చక్కెర మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. ప్రతీ ఇంటా దీనిని టీ నుండి స్వీట్ల వరకు ఉపయోగిస్తున్నారు. బెల్లం కన్నా పంచదారతో చేసే స్వీట్స్ ని ఇష్టంగా తినటం ఈ మధ్య కాలంలో పెరిగింది. అయితే మితిమీరిన చక్కెర వాడటం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చి పడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ చక్కెర తినడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. అయితే, 14 రోజుల పాటు అసలు చక్కెర ముట్టుకోకుండా ఉంటే శరీరంలో వచ్చే మార్పుల గురించి నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. చక్కెర కారణంగా అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ వినియోగంలో ఎలాంటి మార్పూ రాలేదు. చక్కెర ఎక్కువగా వినియోగించటం వలన ఆకలి, క్రేవింగ్స్, ఇన్సులిన్, లివర్ ఫ్యాట్ లాంటి ఎన్నో సమస్యలు మెల్లగా అంటుకుంటాయి. అయితే, చక్కెరకు దూరంగా ఉండ టం చెప్పినంత తేలిక కాదు. షుగర్ మానేయగానే ముందుగా క్రేవింగ్స్ పుడతాయి. దీంతోపాటు తలనొప్పి, అలసట, ఇరిటేషన్, మెదడు పనితీరు తగ్గడం వంటి సమస్యలూ పలకరిస్తాయి. ఎప్పుడెప్పుడు చక్కెరను నోట్లో వేసుకుందామా అనిపిస్తుంటుంది. అయితే, 14 రోజుల పాటు, చక్కెరను వాడటం మానేస్తే, దాని ఫలితాలు శరీరంలో చూడవచ్చని నిపుణులు చెబుతున్నారు. చక్కెర లేనప్పుడు, మన శరీరం రక్తంలో చక్కెర స్థాయిని మరింత నియంత్రించడం ప్రారంభిస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. వాపును తగ్గిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. చక్కెరను తొలగించడం చర్మం, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతుంది. చక్కెరను తీసుకోకపోవడం వల్ల శరీరం బరువు తగ్గడంలో సహాయపడుతుంది. శరీరంలోని చక్కెరను నియంత్రించక పోవడంతో తరచుగా మూత్రవిసర్జన, అధిక దాహం లేదా గాయాలు మానకపోవడం వంటి లక్షణాలు అధిక రక్త చక్కెరతో బాధపడుతున్నట్లు సూచిస్తాయి. అటువంటి పరిస్థితిలో, మనం చక్కెర వాడకాన్ని తగ్గించినప్పుడు, రక్తంలో చక్కెరను నియం త్రించవచ్చు. కూరగాయలు, బ్రెడ్, పప్పులతో సహా ప్రతి ఆహార పదార్థం ద్వారా చక్కెర శరీరానికి సరఫరా అవుతుంది. పంచదార మానేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీనివల్ల టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. చక్కెర మానేయడం పెద్ద కష్టమేమీ కాదు. రోజంతా ఉపవాసం ఉండాల్సిన అవసరం లేదు. పండ్లు పుషలంగా తినే అవకాశం ఉంది. చెక్కరతో చేసిన పదార్థాలకు మాత్రం దూరం పాటించాలి. ఈ పద్నాలుగు రోజులు సాఫ్ట్‌డ్రింక్స్, జ్యూస్‌లు, స్వీటెన్డ్ ఆల్కహాల్ లాంటి వాటిని తీసుకోవద్దని సూచిస్తున్నారు. దీని ద్వారా శరీరంలో మార్పు కనిపిస్తుందని చెబుతున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## ఐపీఎల్-2026 షెడ్యూల్ రిలీజ్ డేట్ ఫిక్స్.. ఎప్పుడంటే..




ఐపీఎల్ క్రికెట్ అభిమానులకు అదిరిపోయే వార్త వచ్చేసింది. గతకొన్ని రోజులుగా ఊరిస్తున్న ఐపీఎల్ 2026 సీజన్ కు సంబంధించిన షెడ్యూల్ విడుదల తేదీ వచ్చేసింది. మార్చి 12న లీగ్ తొలి 20 రోజుల షెడ్యూల్‌ను విడుదల చేయనున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అధికారికంగా ప్రకటించారు.దేశంలోని పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పూర్తి షెడ్యూల్ ప్రకటించడంలో ఆలస్యం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత మిగతా షెడ్యూల్‌ను ప్రకటిస్తామని దేవజిత్ సైకియా వెల్లడించారు. కాగా, ఐపీఎల్ 2026 సీజన్ తొలుత మార్చి 26న ప్రారంభమవుతుందని ప్రకటించినా తర్వాత 28వ తేదీకి మార్చిన సంగతి తెలిసిందే. మే 31న జరిగే ఫైనల్‌తో ఈ సీజన్ ముగియనుంది. ఈ ఏడాది పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో బెంగాల్, తమిళనాడుకు ఐపీఎల్ టీమ్స్ ఉండటం, అక్కడ హోమ్ గ్రౌండ్ మ్యాచులు జరగాల్సి ఉండటంతో భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా బీసీసీఐ జాగ్రత్త పడుతోంది. ఎన్నికల తేదీలకు అనుగుణంగా మ్యాచులను సర్దుబాటు చేయాల్సి రావడంతో షెడ్యూల్‌ను విడతల వారీగా ప్రకటిస్తున్నారు.సాంప్రదాయం ప్రకారం గత సీజన్ విజేతలు, రన్నరప్ జట్లు సీజన్ తొలి మ్యాచ్ ఆడతాయి. ఈ విధంగా చూసినట్లు అయితే తొలి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ మధ్య జరిగే అవకాశం ఉంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఓపెనింగ్ మ్యాచ్ జరుగుతుందని ఇప్పటికే బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసిన పోస్టర్‌లో ఐపీఎల్ ట్రోఫీ చుట్టూ పసుపు, గులాబీ రంగు రిబ్బన్లు ఉండటంతో సీఎస్కే, రాజస్థాన్ రాయల్స్ మధ్య తొలి మ్యాచ్ జరుగుందనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. దీనిపై స్పష్టత రావాలంటే మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే.


## టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో కోహ్లీ మిస్సింగ్.. కారణం ఇదేనా?




టీ20 ప్రపంచ కప్ 2026 ఫైనల్‌లో టీమిండియా న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో విజయం సాధించి విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. వరుసగా రెండోసారి, ఓవరాల్‌గా మూడోసారి ట్రోఫీని అందుకుని చరిత్ర సృష్టించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌కు మాజీ కెప్టెన్లు రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీ కూడా హాజరయ్యారు. అయితే స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కనిపించకపోవడంతో అభిమానుల్లో చర్చ మొదలైంది.'ఒకసారి నేను క్రికెట్ నుంచి తప్పుకుంటే.. కొంతకాలం పాటు ఎవ్వరికీ కనిపించను..' ఓ సందర్భంలో విరాట్ చెప్పిన మాటలివి. కోహ్లీ ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కోహ్లీ లండన్‌లో తన కుటుంబంతో స్థిరపడ్డాడు. వారితో సమయం గడిపేందుకే ఈ ఫైనల్ మ్యాచ్‌కు రాలేదని అభిమానులు అనుకుంటున్నారు. మరోవైపు విరాట్ కోహ్లీ టీ20 ప్రపంచ కప్‌ను కెప్టెన్‌గా గెలిపించలేదు. అందుకే ఫైనల్‌కు అధికారిక అతిథిగా రాలేకపోయాడనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.టీమిండియా టీ20 వరల్డ్ కప్ విజేతలుగా నిలిపిన మాజీ కెప్టెన్లుగా ధోనీ, రోహిత్ శర్మలకు ఈ ఫైనల్‌కు ప్రత్యేక ఆహ్వానం లభించింది. 2007లో జరిగిన తొలి టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌ను ధోనీ విజేతగా నిలిపితే.. 2024లో రోహిత్ శర్మ నాయకత్వంలో టీమిండియా మళ్లీ టైటిల్ సాధించింది. ఈ నేపథ్యంలో ఇద్దరూ అధికారిక అతిథులుగా స్టేడియంలో ప్రత్యక్షమయ్యారు.

## ఐపీఎల్2026: గుజరాత్ టైటాన్స్ కోచ్‌గా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్

స్పోర్ట్స్ డెస్క్: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)కు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. అందుకే ఈ లీగ్‌కు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఈ క్రమంలో ఐపీఎల్-2026 సీజన్‌కు ముందు గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం మాథ్యూ హేడెన్‌ను( తమ జట్టు కొత్త బ్యాటింగ్ కోచ్‌గా నియమిస్తున్నట్లు గుజరాత్ ప్రకటించింది. ప్రపంచ కప్ విజేత, విధ్వంసకర ప్లేయర్ హేడెన్ రాకతో టైటాన్స్ బ్యాటింగ్ విభాగం మరింత స్ట్రాంగ్ కానుంది.మాథ్యూ హేడెన్ గురించి గుజరాత్ టైటాన్స్‌క్రికెట్ డైరెక్టర్ విక్రమ్ సోలంకి ఓ కీలక ప్రకటన చేశారు. 'మా ప్రయాణంలో మాథ్యూ హేడెన్ నియామకం ఒక కీలక పరిణామం. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాథ్యూను మా బ్యాటింగ్ శిక్షకుడిగా నియమించాము. యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేయడంలో అతడి అనుభవం మాకు ఎంతగానో ఉపయోగపడుతుంది' అని విక్రమ్ సోలంకి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ డేంజరస్ బ్యాటర్ గుజరాత్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా పార్థివ్ పటేల్‌లతో కలిసి పనిచేయనున్నాడు. గతంలో హేడెన్ చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 32 మ్యాచ్‌లు ఆడాడు. 2010లో సీఎస్కేకి టైటిల్ అందించగా, 2009లో 12 మ్యాచ్‌ల్లో 572 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్‌ను కూడా సొంతం చేసుకున్నాడు. పవర్ ప్లే ఓవర్లలో తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆట తీరునే మార్చేవాడు హేడెన్.ఇప్పుడు కోచ్‌గా గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లకు ఎలాంటి శిక్షణ ఇస్తారో చూడాలి. హేడన్ గతంలో 2021టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా పనిచేశాడు. కానీ పూర్తి స్థాయిలో ఎప్పుడు కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించలేదు. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకున్న హేడెన్.. ఐపీఎల్‌లో కూడా తన మార్క్‌ను చూపించాడు. మార్చి 28 నుంచి ఐపీఎల్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే.




## ఒక్క నీళ్ల బాటిల్ రూ. 200!.. ఫైనల్ మ్యాచ్‌లో నిలువు దోపిడీ



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు వచ్చిన అభిమానులకు స్టేడియం లోపల అమ్మిన వస్తువుల ధరలు షాక్‌కు గురిచేశాయి. బయట మార్కెట్‌లో కేవలం రూ. 20కే లభించే సాధారణ లీటర్ మంచినీళ్ల బాటిల్‌ను స్టేడియంలోని వెండర్లు ఏకంగా రూ. 200 నుంచి రూ. 300 వరకు విక్రయించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఒక అభిమాని మంచినీళ్ల బాటిల్ అడగగా, అక్కడి సిబ్బంది నిర్మొహమాటంగా రూ. 200 అని చెప్పడం ప్రేక్షకులను తీవ్ర నిరాశకు గురిచేసింది.మరోవైపు స్టేడియంలో తాగునీరు ఉచితంగా అందుబాటులో ఉంచామని యాజమాన్యం చెబుతున్నప్పటికీ, ఎక్కడా నీటి సౌకర్యం కనిపించడం లేదని అభిమానులు ఆరోపించారు. ఫైనల్ మ్యాచ్ కావడంతో స్టేడియం కిక్కిరిసిపోవడం, భద్రతా కారణాల దృష్ట్యా బయటి నుంచి నీళ్ల బాటిళ్లను అనుమతించకపోవడాన్ని ఆసరాగా చేసుకుని విక్రేతలు అడ్డగోలుగా ధరలు పెంచేసినట్లు బాధితులు వాపోతున్నారు. కేవలం నీళ్లే కాకుండా, స్నాక్స్ మరియు కూల్ డ్రింక్స్ ధరలు కూడా సాధారణం కంటే మూడు నుంచి నాలుగు రెట్లు ఎక్కువగా ఉండటంపై నెటిజన్లు మండిపడుతున్నారు. వేల రూపాయలు వెచ్చించి టికెట్లు కొని, భారీ ఖర్చుతో హోటళ్లు బుక్ చేసుకుని వచ్చిన తమకు కనీసం మంచినీటిని కూడా సరసమైన ధరలకు అందించకపోవడంపై క్రికెట్ ప్రేమికులు మేనేజ్‌మెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


## హార్దిక్ పాండ్య 'పీడీఏ'పై నెటిజన్ల ఫైర్: వరల్డ్ కప్ వేళ ఇవేం పనులంటూ ట్రోల్స్




టీ20 వరల్డ్ కప్ విజయం అనంతరం టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. మైదానంలో ఆయన ప్రదర్శనపై ప్రశంసలు కురిసినప్పటికీ, ఆయన వ్యక్తిగత ప్రవర్తన పట్ల నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది.టీ20 వరల్డ్ కప్ 2024 ఫైనల్లో అద్భుత ప్రదర్శనతో భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించిన హార్దిక్ పాండ్య, ప్రస్తుతం నెట్టింట విమర్శల పాలవుతున్నారు. మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానంలో తన ప్రియురాలు మిహికా శర్మతో అతిగా ప్రేమను ప్రదర్శించడం (ఖఆం) నెటిజన్లకు రుచించడం లేదు. విజయం తర్వాత భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకోవడం ఒకెత్తయితే, కెమెరాల ముందు ఆయన చేసిన కొన్ని పనులు అతిగా ఉన్నాయని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అయితే మరికొందరూ మాత్రం పాండ్యను సమర్థిస్తూ, పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కినప్పుడు ఆ ఆనందంలో అలా చేయడం సహజమేనని మద్దతు తెలుపుతున్నారు. ఏది ఏమైనా, ఐపీఎల్ సమయంలో విమర్శలు ఎదుర్కొన్న పాండ్య, ఇప్పుడు వరల్డ్ కప్ గెలిచినా కూడా ఏదో ఒక కారణంతో చర్చనీయాంశంగానే నిలుస్తున్నాడు.

## నాన్నా.. మీ కల నిజం చేయడానికే మైదానంలోకి దిగాను: రింకు సింగ్ ఎమోషనల్ పోస్ట్

టీ20 ప్రపంచ కప్ 2026 ఫైనల్ మ్యాచ్‌కు కొద్ది రోజుల ముందు టీమిండియా స్టార్ క్రికెటర్ రింకు సింగ్ తండ్రి లివర్ క్యాన్సర్‌తో పోరాడి మరణించిన సంగతి తెలిసిందే. పుట్టెడు దు:ఖంలోనూ రింకు తండ్రి అంత్యక్రియలు ముగించుకుని తిరిగి జట్టుతో కలిశాడు. జట్టుకు అవసరం అయినప్పుడల్లా ఫీల్డింగ్‌కు దిగాడు. అహ్మదాబాద్‌లో న్యూజిలాండ్‌పై టీమిండియా గెలిచి టీ20 వరల్డ్ కప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో రింకు సింగ్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు.'నాన్న.. మీతో మాట్లాడకుండా రోజు గడిచేది కాదు. మీరు లేకుండా నా జీవితం ఇక ముందు ఎలా ఉంటుందో తెలియడం లేదు. నా ప్రతి అడుగులోనూ మీరు తోడుగా ఉండాలి. విధి నిర్వహణ తర్వాతే ఏదైనా అని మీరు చెబుతుండేవారు. మీ కలను నిజం చేయడానికే నేను మైదానంలోకి దిగాను. మీ కల నెరవేరింది. మీరు ఇప్పుడు నాతోపాటు ఉంటే బాగుండేది. చిన్నదైనా, పెద్దదైనా ప్రతి ఆనందంలోనూ మీరు లేని లోటు తెలుస్తోంది. నేను మిమ్మల్ని చాలా మిస్ అవుతున్నా. మిస్ యూ నాన్నా' అంటూ రింకు పోస్ట్‌లో పేర్కొన్నాడు.







# దురంధర్–2 ట్రైలర్ విడుదల

## 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు నిర్ణయం

## టిక్కెట్ ధరలు పెంచకుండానే బుకింగ్స్





ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్' గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. ఈ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు ఈసారి పాకిస్థాన్ భవిష్యత్‌ను నిర్ణయించేది భారత్' అంటున్నారు రణ్‌వీర్ సింగ్. ఆయన కథానాయకుడిగా ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్2: ది రివెంజ్'. సారా అర్జున్ కథానాయిక. మాధవన్, సంజయ్‌దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. 'ధురంధర్: పార్ట్1'తో పోలిస్తే రెండో భాగంలో యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డ్రామాకు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది.మరోవైపు 'ధురంధర్'కు వచ్చిన క్రేజ్‌ను ఒడిసిపట్టుకునేందుకు చిత్ర బృందం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రీమియర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. అంటే మార్చి 18వ తేదీ సాయంత్రం ఫస్ట్ షో నుంచే 'ధురంధర్2: ది రివెంజ్' మూవీని ప్రదర్శించబోతోంది. ఇప్పటికే బుక్‌మై షో, డిస్ట్రిక్ట్ యాప్‌ల ద్వారా టికెట్ బుకింగ్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. హిందీతో పాటు, ఇతర దక్షిణాది భాషల్లో ఈ సినిమాను తీసుకొస్తున్నా.. పెయిడ్ ప్రీమియర్స్ వరకు హిందీలోనే బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. హైదరాబాద్‌లోని వివిధ మల్టీప్లెక్స్‌లలో ఇప్పటికే టికెట్స్ అందుబాటులోకి వచ్చాయి. సాధారణంగా పెయిడ్ ప్రీమియర్స్‌కు టికెట్ ధర స్పెషల్‌గా ఉంటుంది. కానీ, 'ధురంధర్2' టికెట్ ధరల్లో ఎలాంటి పెంపు లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం బుకింగ్స్ మొదలైన నేపథ్యంలో సినిమా రన్‌టైమ్‌పైనా స్పష్టత వచ్చింది. ఇప్పటి వరకూ సోషల్‌మీడియా వేదికగా జరిగిన చర్చలకు ఫుల్‌స్టాప్ పెడుతూ 'ధురంధర్ 2: ది రివెంజ్' నిడివి 3 గంటల 55 నిమిషాలతో రానున్నట్లు బుక్‌మై షోలో చూపిస్తోంది. మొదటి భాగం 3 గంటలా 34 నిమిషాలతో పోలిస్తే చాలా ఎక్కువే. ఇంటర్వెల్‌తో కలిపి దాదాపు నాలుగు గంటలపైనే ప్రేక్షకుడు థియేటర్‌లో ఉండాలి. గతేడాది కేవలం హిందీలోనే విడుదలైన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా హిందీతో పాటు, తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక 'ధురంధర్2'లో అనేక ప్రశ్నలకు సమాధానం లభించనుంది.




# దీపికకు మద్దతు ప్రకటించిన అనన్య పాండే

ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన వర్కింగ్ అవర్స్ అంశంపై తాజాగా నటి అనన్య పాండేమాట్లాడారు. కరీనా కపూర్, కల్యాణి ప్రియదర్శన్‌లతో కలిసి ఆమె 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో వర్కింగ్ అవర్స్ గురించి ప్రస్తావించారు. 'దీపికా పదుకొణె అంకితభావం ఉన్న నటి. నేను ఆమెతో కలిసి పని చేశాను. అప్పుడు దీపిక ఎలాంటి డిమాండ్లు చేయలేదు. వర్క్‌షాప్‌లకు కూడా వచ్చేవారు. షూటింగ్ విషయంలో ఎప్పుడూ ఫిర్యాదులు చేయలేదు. ఇప్పుడు ఆమె ఒక బిడ్డకు తల్లి. ఆ పాపకు కనీసం రెండేళ్లు అయినా పూర్తిగా దీపిక అవసరం ఉంటుంది. అందుకే ఇప్పుడు ఇలాంటి డిమాండ్ చేశారు. ఇందులో తప్పేం లేదు. ఆమె డిమాండ్‌కు పూర్తి మద్దతు ఇస్తాను' అని అనన్య అన్నారు. కరీనా తల్లి అయిన తర్వాత ఇండస్ట్రీలో పాత ఆలోచనా ధోరణిని మార్చేశారని అనన్య అభిప్రాయపడ్డారు. ఆమె తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఇప్పుడు వస్తోన్న హీరోయిన్లకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు. పరిశ్రమలో హీరోయిన్స్ తమ వ్యక్తిగత జీవితానికి, వృత్తికి మధ్య సమతుల్యత పాటించేలా నిర్మాతలతో చర్చలు జరపడంలో తప్పులేదని అనన్య పేర్కొన్నారు. పని వేళల విషయంలో ఎటువంటి కఠినమైన నిబంధనలు ఉండకూడదన్నారు. దీపికా లాంటి స్టార్ హీరోయిన్ ఇలాంటి మార్పును డిమాండ్ చేయడం వల్ల భవిష్యత్తులో అందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు.



# ఉస్తాద్ భగత్‌సింగ్..నెట్‌ఫ్లిక్స్‌తో కుదిరిన డీల్

ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న హరీశ్ శంకర్ ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభమైన కొన్ని రోజుల్లోనే ఓటీటీ డీల్ కుదిరినట్లు ఆయన తాజాగా తెలిపారు. తన వ్యక్తిగత పరిశీలన కోసం కీలక సన్నివేశాలను ఎడిట్ చేసి ఒక చిన్న వీడియో సిద్ధం చేసుకున్నానని.. ఆ విజువల్స్ చూసిన నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు సినిమాపై సంతృప్తి వ్యక్తం చేశారని హరీశ్ శంకర్ పేర్కొన్నారు. ఆ క్లిప్స్‌లోని కంటెంట్, మేకింగ్ స్టైల్ నచ్చడంతో 20 నిమిషాల్లోనే డీల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన వివరించారు. రూ. 80కోట్లకు ఈ సినిమా ఓటీటీ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ – హరీశ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఓవర్సీస్‌లో దీని బుకింగ్స్ కూడా ప్రారంభమైన విషయం తెలిసిందే.




# చిరుకు ఎన్టీఆర్ అవార్డు రావడం అభినందనీయం

## అవార్డు విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్

## నాగచైతన్యకు అవార్డుపై నాగార్జున ఆనందం

హైదరాబాద్,: అగ్ర కథానాయకుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారం వరించింది. దీంతో ఆయనకు అభినందనలు చెబుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్ట్ పెట్టారు. ఈ వార్త తనకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గద్దర్ అవార్డులకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ పవన్ శుభాకాంక్షలు తెలిపారు.ఇక ఈ అవార్డు విజేతలకు అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తన కుమారుడు నాగచైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. చైతూ ఉత్తమ నటుడిగా ఎంపికైనందుకు ఎంతో ఉందన్నారు. 'తండేల్' సినిమాలో అద్భుతంగా నటించాడని, ఈ అవార్డుకు అతడు అర్హుడని కొనియాడారు. 'దుల్ల కొడతా నాన్న' అంటూ తండేల్ డైలాగుకు హార్ట్ ఎమోజీ జోడించి అభినందించారు. నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఏయన్నార్ పేరుతో అవార్డును ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ కళా సుధా ఆధ్వర్యంలో 28వ ఉగాది పురస్కారాలు

## ముఖ్య అతిథులుగా పెమ్మసాని చంద్రశేఖర్, కందుల దుర్గేష్

చెన్నైలో తెలుగువారి ఘనకీర్తిని చాటుతూ శ్రీ కళా సుధ తెలుగు అసోసియేషన్ 1998వ సంవత్సరం, నవంబర్ 21వ తేదీన ప్రారంభించబడి 27 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, 'పరాభవ' నామ సంవత్సర ఉగాది పండుగ రోజున 'మహిళా రత్న' మరియు 'బాపు బొమ్మ', 'బాపు రమణ', 'విశిష్ట' ఉగాది పురస్కారాలు మరియు సినీ రంగం–2025 పురస్కారాలను మ్యూజిక్ అకాడమిలో మార్చి 15వ తేది 2026 ఆదివారం సాయంత్రం 4 గంటల 29 నిమిషాలకు 2025లో విడుదలైన చలన చిత్రాలలో వివిధ విభాగాలకు సంబంధించిన నటీ నటులను, దర్శక నిర్మాతలను మరియు సాంకేతిక నిపుణులను "ఉగాది పురస్కారము"లతో మరియు వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళామణులకు "మహిళా రత్న పురస్కారము"తో సత్కరించుటకు కమిటి సభ్యులతో చర్చించి నిర్ణయించడమైనది. ఈ కార్యక్రమానికి శ్రీ కళా సుధ సభ్యులతోపాటు తెలుగువారందరూ విచ్చేసి తెలుగువారి ఘనకీర్తిని ఇనుమడింపజేయుచున్నారు. ఈ సందర్భంగా జరగనున్న ఈ ఉగాది పురస్కారాలకు సంబంధించి వివరాలను చెబుతూ అవార్డు గ్రహీతల పేర్లను, అలాగే జరగనున్న కార్యక్రమ వివరాలను వెల్లడించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ , సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు , బేతిరెడ్డి శ్రీనివాస్ , ప్రతివాధి భయంకర ఫణీందర్ , వేణు గోపాల్ , అజయ్ కుమార్ , జర్నలిస్ట్ కేశవ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉగాది పురస్కారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా॥ బ్రహ్మసాని చంద్రశేఖర్ , విశిష్ట అతిథిగా ఎంవిఆర్ మురళీ కృష్ణ, గౌరవ అతిధులుగా ఎ.సాయి ప్రసాద్, సాహు గారపాటి, శశికాంత్ వల్లేపల్లి, ముబా పద్మయ్య, రాజమౌళి శీర్ణ, సరోజ వివేకానంద్ రానున్నారు. వశిష్ట ఉగాది పురస్కారం ప్రజా సేవ రంగంలో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం ఇంకా సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ గారు అందుకోనున్నారు. అలాగే మహిళా రత్న పురస్కారాన్ని మమత మాది రెడ్డి , అందెశ్రీ స్మారక పురస్కారాన్ని ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ , పిబి శ్రీనివాస పురస్కారాన్ని తండ్రిని చిత్రానికి గాను సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ కి అందజేయడం జరుగుతుంది. అలాగే ఉగాది పురస్కారాలు జాబితాలో ఉత్తమ చిత్రంగా మిరాయ్, ఉత్తమ సంచలన చిత్రంగా సంక్రాంతికి వస్తున్నాం, ఉత్తమ జ్యూరీ అవార్డు చిత్రంగా డ్యూడ్, ఉత్తమ నటుడిగా అక్కినేని నాగ చైతన్య, ఉత్తమ నటీమణిగా రష్మిక మందన్న, ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి, ఉత్తమ మాటల రచయితగా మహేష్ బాబు పి, ఉత్తమ ఛాయాగ్రహకుడుగా నికేత్ బొమ్మి, ఉత్తమ ప్రతినాయకుడిగా దీక్షిత్ శెట్టి, ఉత్తమ సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో, ఉత్తమ నూతన దర్శకుడిగా రామ్ జగదీష్, ఉత్తమ నూతన నటుడిగా హర్ష్ రోషన్, ఉత్తమ నూతన హీరోగా కిరీటి రెడ్డి, ఉత్తమ గాయకుడిగా రమణ గోగుల, ఉత్తమ గాయనిగా హరిప్రియ అవార్డులను గెలుచుకున్నారు. అలాగే ఉత్తమ నూతన నటీమణులుగా ఐశ్వర్య అర్జున్, అనస్వర రాజన్, సాక్షి మడోల్కర్, డైలాగ్స్ ఒ దర్శకుడిగా రాహుల్ రవీంద్ర, ఉత్తమ బాల నటుడిగా బుల్లి రాజు అవార్డులను గెలుచుకున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**